కర్నూలు | నంద్యాల
వార్త
15 మే 2026 శుక్రవారం పేజీలు 4

బైరెడ్డి సిద్ధార్థరెడ్డి స్టాండప్ కమెడియన్ : రాష్ట్రమంత్రి టీజీ భరత్

- రాజకీయాల్లో మచ్చలేనిది టీజీ కుటుంబం..
- ప్రత్యర్థులకు కూడా టీజీ కుటుంబం నిజాయితీ ఏంటో తెలుసు..
- బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి జోకర్‌లా మారి అసత్యాలు మాట్లాడుతున్నారు..
- బైరెడ్డి చేసిన ఆరోపణలపై క్రిమినల్ డిఫమేషన్ కేసు వేయబోతున్నాను..
- అవినీతి మరక లేకుండా ప్రజాసేవ చేస్తున్నాం..
- సీఎం చంద్రబాబు నాయకత్వంలో.. అభివృద్ధి కోసం కష్టపడుతున్నాను

కర్నూల్ హాస్పిటల్ మే 14 ప్రభాతవార్త :

వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి రాజకీయాల కంటే కామెడీ పాత్రకే ఎక్కువగా సరిపోతారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ విమర్శించారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఆధారాలు లేకుండా అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజల్లో హాస్యాస్పదంగా మారుతున్నారని మండి పడ్డారు. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పెయిడ్ కమెడియన్‌లా వ్యవహరిస్తున్నారు" అంటూ ఎద్దేవా చేశారు. టీజీ కుటుంబం దశాబ్దాలుగా నిజాయితీతో ప్రజాసేవ చేస్తోందని, తమపై అవినీతి మచ్చ లేదని మంత్రి స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోమన్నారు. తనపై చేసిన వ్యాఖ్యలపై క్రిమినల్, సివిల్ డిఫమేషన్ కేసులు వేయనున్నట్లు తెలిపారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లో కర్నూలు అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని మంత్రి టీజీ భరత్ అన్నారు. అభివృద్ధి పనులపై దృష్టి పెట్టిన తమను టార్గెట్ చేస్తూ మాట్లాడటం దురదృష్టకర మన్నారు. 2029 ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్లి పోటీ చేసే ధైర్యం ఉంటే ఎదుర్కోవాలని బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి సవాల్ విసిరారు.

వైసీపీ అరాచకాలు..ఆపండి

- టిడిపి బూత్ ఇన్‌చార్జి సునీల్‌పై దాడిని ఖండిస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా
- వైసీపీ నేతలపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన టిడిపి శ్రేణులు
- ఎస్వీ మోహన్ రెడ్డి, బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిల అరెస్టుకు డిమాండ్

కర్నూలు, మే 14, ప్రభాతవార్త :

కర్నూలు నగరంలో రాజకీయ వాతావరణం గురువారం ఉద్రిక్తంగా మారింది. టిడిపి బూత్ ఇన్‌చార్జి సునీల్‌పై వైసీపీ నాయకులు హత్యాయత్నానికి పాల్పడ్డారనే ఆరోపణలతో టిడిపి నాయకులు, కార్యకర్తలు కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన టిడిపి శ్రేణులు వైసీపీ నాయకత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. ధర్నా సందర్భంగా టిడిపి నాయకులు కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సంబంధం లేని అంశాల్లో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పేరును లాగుతూ వైసీపీ నాయకులు రాజకీయ లాభాల కోసం కర్నూలులో ఉద్రిక్త పరిస్థితులను సృష్టిస్తున్నారని ఆరోపించారు. రౌడీ మూకలను ప్రోత్స హిస్తూ హింసాత్మక రాజకీయాలకు తెరలేపు తున్నారని మండిపడ్డారు. జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నా రంటూ వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని టిడిపి నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంబంధిత నాయకులపై పోలీస్ స్టేషన్‌లో అధికారిక ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని టిడిపి నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రాజకీయ విమర్శలు హద్దులు దాటకుండా ఉండాలని, వ్యక్తిగత దూషణలు మానుకోవాలని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో హింసకు స్థానం లేదని, ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారని పేర్కొన్నారు. ధర్నాకు భారీ సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ధర్నా అనంతరం పోలీస్ స్టేషన్కు ర్యాలీగా వెళ్లి వైసిపి నాయకుల ఫిర్యాదు చేసి వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా కారణంగా కొంతసేపు కలెక్టరేట్ పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులో ఉంచారు. నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పర్యవేక్షణ కొనసాగించారు.

పోలీసుల వేధింపులు ఆపాలంటూ..
వైసీపీ.. భారీ నిరసన..!

- వైసీపీ నాయకులపై నమోదైన కేసులకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ, ధర్నా
- జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శక్తివంతమైన ప్రదర్శన
- పోలీసుల తీరుపై వైసీపీ నేతల తీవ్ర విమర్శలు, రాజకీయ కక్షసాధింపుపై .. ఆరోపణలు
- మంత్రి టీజీ భరత్, రాష్ట్ర ప్రభుత్వంపై బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సంచలన వ్యాఖ్యలు
- కర్నూలు నగరంలో భారీ బందోబస్తుతో.. అప్రమత్తమైన పోలీసులు

కర్నూలు నగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారంటూ గురువారం వైసీపీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం జరిగింది. పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగ ప్రతినిధులు, మహిళా నాయకులు తరలివచ్చారు. నగరంలోని ప్రధాన కూడళ్ల నుంచి ప్రారంభమైన భారీ ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగి ధర్నాగా మారింది. ర్యాలీలో పాల్గొన్న వైసీపీ శ్రేణులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో కర్నూలు నగరాన్ని మార్మోగించాయి.

కర్నూలు, మే 14 ప్రభాతవార్త:

వైసీపీ నాయకులపై రాజకీయ కక్షసాధింపుతో కేసులు నమోదు చేస్తున్నారని, అధికార పార్టీ ఒత్తిడితో పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రజా స్వామ్యంలో ప్రతిపక్ష స్వరాన్ని అణచివేయడం ప్రమాదకరమని, ప్రజల కోసం పోరాడుతున్న తమ నాయకులను టార్గెట్ చేయడం తగదని స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో పోలీసులు స్వతంత్ర వ్యవస్థగా కాకుండా రాజకీయ సాధనంగా మారుతున్నారని విమర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి...

• వివరాలు 2లో

మంత్రాలయంలో.. ఇసుక దందా..!

: చీకటి పడితే చాలు.. అక్రమ రవాణా జోరు!
: భారీగా ప్రభుత్వాదానికి గండికొడుతున్న.. ఇసుకసురులు

మంత్రాలయం టౌన్,మే 14, ప్రభాతవార్త :

పుణ్యక్షేత్రమైన మంత్రాలయం సమీపంలో ఇసుక అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. అధికారుల కళ్లెదుటే ఇసుక నిల్వలు మాయమవుతున్నా, వారి చోద్యం చూస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ర్ధరాత్రి వేళ.. అక్రమార్కుల లీల.. మంత్రాలయం నుండి నాగలదిన్నె కు వెళ్ళే ప్రధాన రహదారి పక్కనే, పట్టణ శివారు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఇసుక కుప్పలు దర్శనమిస్తున్నాయి. పగటివూట నిశ్శబ్దంగా ఉండే ఈ ప్రాంతం, రాత్రి కాగానే ఇసుక మాఫియాకు అడ్డాగా మారుతోంది. అర్ధరాత్రి దాటిన తర్వాత ట్రాక్టర్లు, టిప్పర్లు రంగంలోకి దిగుతున్నాయి. గుట్టుచప్పుడు కాకుండా ఈ ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ అక్రమార్కులు కాసులు కురిపించుకుంటున్నారు. ధికారుల మౌనం.. వెనుక ఉన్న మర్మమేంటి?.. ఇంత బహిరంగంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా, సంబంధిత శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి పక్కన , నది తీర ప్రాంతాల్లో, నిర్మానుష్య ప్రదేశాల్లో అనేక ఇసుక డంపులు ఉన్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాల్సిన యంత్రాంగం నిద్రపోతోందా? లేక అక్రమార్కులతో చేతులు కలిపిందా?అనే ప్రశ్నలు ఇప్పుడు పట్టణంలో వినిపిస్తున్నాయి."ప్రభుత్వ సంపదను అక్రమంగా కొల్లగొడుతుంటే అధికారులు పట్టించుకోకపోవడం విచారకరం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ డంపులను వెంటనే సీజ్ చేయాలి" అని స్థానిక నివాసితులు కోరుతున్నారు. క్షణ చర్యలు అవసరం.. ఈ ఇసుక డంపుల వల్ల అటు ప్రభుత్వ ఆదాయానికి గండి పడటమే కాకుండా, రాత్రి వేళల్లో అతివేగంగా వెళ్లే ఇసుక వాహనాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వెంటనే ఈ అక్రమ నిల్వలను ..సీజ్ చేసి.., బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఎస్సీ కమిషన్ చైర్మన్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీ నాగరాజు

కర్నూలు మే 05 ప్రభాతవార్త ప్రతినిధి :

రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్ జవహర్ ను ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు... నగరంలోని స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో ఆయనను కలిసి పూలమొక్కను అందజేశారు..ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న మదాసి కురువ మదారి కురువలను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఎంపీ ,ఎస్సీ చైర్మన్ కు వినతి పత్రం అందజేశారు.. దీని పై చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ నాగరాజు తెలిపారు...

జలచౌర్యానికి.. అక్రమ విద్యుత్ కనెక్షన్లు..!

- అక్రమ విద్యుత్ కనెక్షన్లకు రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు అక్రమ వసూళ్లు
- నిబంధనలు బేఖాతర్ చేస్తున్న విద్యుత్‌శాఖ అధికారులు
- ప్రతిపటా పెరిగిపోతున్న అక్రమ విద్యుత్ కనెక్షన్లు

2లో

రైతు సంక్షేమం కోసం బోర్లు, బావులు ఉన్న రైతులకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తోంది. అయితే ఉచిత విద్యుత్ విద్యుత్ శాఖ అధికారులకు వరంగా మారి కాసులు కురిపిస్తోంది. వివరాల్లోకి వెళితే.. హాలహర్వి మండలంలోని బాపురం, గూళ్యం, నిట్రవట్టి, చింతకుంట, జె.హొసళ్లి తదితర గ్రామాల్లో విద్యుత్‌శాఖ అధికారులు బోర్లు, బావులు లేని పొలాలకు అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఇస్తూ ఒక్కో విద్యుత్ కనెక్షన్‌కు రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు అక్రమంగా వసూళ్లు చేస్తున్నారు. బావురం, గూళ్యం, నిట్రవట్టి, జె.హొసళ్లి గ్రామాల్లో ఎల్‌ఎల్‌సీ కాలువ నీటిని జలచౌర్యానికి అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఇస్తూ జలచౌర్యాన్ని ప్రోత్సహిస్తున్నారు.

హాలహర్వి, మే 14, ప్రభాతవార్త :

- విద్యుత్ కనెక్షన్లకు నిబంధనలు ఇలా...

పొలానికి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలంటే రైతు పొలంలో బోరు కానీ బావులు కానీ ఉండాలి. విద్యుత్ కనెక్షన్లు ముందు రైతు తహసీల్దార్‌కు విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత తహసీల్దార్ పొలానికి వెళ్లి బోరు, బావులను పరిశీలించి రైతుకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులకు సిఫారసు చేస్తాడు. తహసీల్దార్ అనుమతి ఇచ్చిన తర్వాత రైతులకు విద్యుత్ శాఖ అధికారులు పొలానికి ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా విద్యుత్ శాఖ అధికారులు డబ్బులు ఇచ్చిన రైతులకు అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఇస్తూ జలచౌర్యాన్ని ప్రోత్స హిస్తు న్నారు. ప్రతి యేటా విద్యుత్ శాఖ అధి కారులు ఎల్ఎల్సీ కాలువ జలచౌర్యానికి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంతో ఆయకట్టు రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోయి అప్పుల పాలవుతు న్నారు. ప్రతియేటా ఎల్ఎల్సీ కాలువ జలచౌర్యానికి అక్రమ విద్యుత్ కనెక్షన్లు...

వీధులా..? మురికి కుంపాలా..?

: మీ ఇంట్లో ఇలా ఉంటే మీరు ఓప్పుకుంటారా?
: చిన్నకొపెర్ల,పెద్దకొపెర్ల వీదులో మురికిపై మంత్రి అసహనం

కోవెలకుంట్ల, మే 14,ప్రభాతవార్త :

ఇవి వీదులా,లేక మురికి కూపాలా మీ ఇళ్లలో ఇలా ఉంటే మీరు ఊరకుంటారా. అంటురాష్ట్ర రోడ్డు భవనాలు,పెట్టుబడులు, మౌళికవసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి అసంహనము వ్యక్తంచేశారు. గురువారం లింగాల గ్రామంలో సోమేశ్వర దేవాయల ప్రారంబోత్సవము చేసి తిరిగి వస్తు చిన్నకొపెర్ల,పెద్దకొపెర్ల గ్రామంలో కాసేపు కాన్‌వాయ్ ఆగింది. దీనితో కారు దిగి మంత్రి అక్కడున్న మురుగు నీటిపై అసహనము వ్యక్తం చేశారు. రహదారిపై డ్రైనేజి వాటరు నిలిచి ఉండటముతో అసహనము వ్యక్తం చేశారు.ఈ డ్రైనేజి వల్ల ప్రజలు వ్యాదుల పడతారని మంత్రి మండిపడ్డారు. అక్కడున్న కొంతమంది యువకులతో వట్లాడుతూ మీరు ఇంట్లో ఇలాగే ఉంటే మీరు ఊరకుంటారా? అంటు ప్రశ్నించడు వారు తలదించకున్నారు. అక్కడే ఉన్న అదికారులను పలిచి సాయంత్రము లోపు ఇక్కడున్న డ్రైనేజి వాటరు కనినించ కూడదని అదేశించారు. తమచుట్టు ఉన్న పరిసరానలు పరిశుబ్రంగా ఉంచుకోవాల్సిన బాద్యత ప్రజలపై ఉంటుందని సూచించారు. ఈసందర్భముగా గ్రామల్లో మంచినీటి సమస్య ఉందని మంత్రి దృష్టికితెచ్చారు.తాగునీటి సమస్యను పరిస్కరిస్మాతని ప్రజలకు మంత్రి హామీ ఇచ్చారు. అలాగే కోవెలకుంట్ల బిజినవేముల రహదారిలో జరుగుతున్న అండర్‌గ్రౌండు డ్రైనేజి పనులను పరిశీలించి పలు సూచనలుచేశారు. న

బెల్టు నిర్వహిస్తే..బెల్టు తీస్తాం ..!

: జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ డి.రామకృష్ణ రెడ్డి..

ఆదోని,మే14, ప్రభాతవార్త ప్రతినిధి :

పట్టణాలలో ,పల్లెల్లో ప్రజలకు ,మహిళ లకు ఇబ్బంది కరంగా బెల్టు షాపులు నిర్వహిస్తే ,వారి బెల్టు తీస్తామని జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ అధికారి డి.రామకృష్ణరెడ్డి పేర్కొన్నారు. గురు వారం ప్రభాత వార్త పత్రికలో వెలువడిన పాలు కరువు.. మద్యం కొలువు శీర్షికన పాఠకులకు విదితమే .ఈ కథనానికి జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ డి.రామకృష్ణరెడ్డి చరవాణిలో ప్రభాతవార్తను సంప్రదిం చారు . ఈ మేరకు వారు మాట్లాడుతూ బెల్టు షాపులు నిర్వహించడం చట్ట పరంగా నేరమన్నారు .ముక్యంగా లైసెన్సు లు కలిగిన వారు లేదా వారి కుటుంబ సభ్యులు బెల్టు దుకాణాలను నిర్వహిస్తున్నారని తెలిస్తే వారి లైసెన్సులు సైతం రద్దు చేస్తామనీ హెచ్చరించారు. ప్రజలు స్వచ్ఛందంగా

ముందుకు వచ్చి 14405 లేదా సంబంధిత ఎక్సైజ్ శాఖకు వచ్చి సమాచారమందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ముక్యంగా గుడులు , బడులు,ప్రభుత్వ కార్యాల యాలు ఉన్నచోట బెల్టు దుకాణం ఉంటే వారిని ఉపేక్షించేది లేదన్నారు. కాగా ఇదిలా ఉండగా డివిజన్ పరిధిలో పాలదుకాణాలు లేని చోటు ఉందేమో కానీ ? బెల్టు షాపులు లేని ఊరు లేదని , అన్ని తెలిసినా ఎక్సైజ్ అధికారులు క్షేత్ర స్థాయిలో ఎందుకు వారిని అరికట్ట లేకపోతున్నారోనంటూ బహిరంగ సత్యంగా తెలుస్తుంది. ఏది ఏమైనా డివిజన్ స్థాయిలో బెల్టు దుకాణాల వద్ద మందు బాబులు తాగి తూగుతుంటే , ఎక్సైజ్ అధికారులు మాత్రం మద్యం విక్రయించే వారి మామూళ్ల మత్తులో తూగుతున్నారని ప్రజలు చర్చించు కుంటున్నారు .

సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ఏమైంది..!

: అక్ట్ అమల్లో ఉన్న మూడు ధర్నాలు
: శాంతి భద్రతలపై విమర్శలు

కర్నూలు, మే 14, ప్రభాతవార్త :

కర్నూలు నగరంలో పోలీస్ శాఖ పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉందని ప్రకటించింది. కావున అనుమతి లేకుండా ధర్నాలు ఆందోళనలు ర్యాలీలు చేయరాదు అంటూ ప్రకటించింది. అలా ప్రకటించిన రోజే కలెక్టర్ కార్యాలయం ముందు మూడు ధర్నాలు జరిగాయి. పోలీసులకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ భారీ ధర్నాకు బుధవారం పిలుపునిచ్చింది. అదే రోజు సాయంత్రం పోలీస్ ఆక్ట్ 30 అమల్లో ఉన్నట్టు వాట్స్‌అప్ ద్వారా పోలీసులు ప్రకటించారు. అయితే మే ఒకటో తేదీ ఆర్డర్ తయారు చేసినట్లు పేర్కొన్నారు. అప్పటినుంచి సదరు ఆర్డర్ ను బయటకు చూపించలేదా.. లేక ఒకటవ తేదీ నుంచి ఇంతవరకు జరిగిన ధర్నాలు ఆందోళనలు పట్టించుకోలేదా.. అనే విషయం పక్కన పెడితే... గురువారం నాటి ఆందోళనలను ఆపాలనే ఉద్దేశంతో పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉన్నట్లు ప్రకటించారు. అయినప్పటికీ ధర్నాలు ఆందోళనలు జరిగాయి. అందులో అధికార పార్టీ ధర్నాకు పోలీసు ముందస్తు అనుమతి ఉండే అవకాశం ఉంది. కాగా ఇతర రెండు ధర్నాలకు పోలీసు అనుమతి లేదని స్పష్టంగా తెలుస్తోంది. అందులో కోడుమూరు ఎస్సై సస్పెండ్ చేయాలంటూ కొందరు ధర్నా చేశారు. ఇక ప్రధానంగా వైఎస్ఆర్సిపి నేతలు భారీ ర్యాలీ ధర్నా నిర్వహించి.. సుమారు రెండు గంటలపాటు ట్రాఫిక్ ఇబ్బంది కలిగించారు. మరి సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ పోలీసులు అమలు చేయలేకపోయారా.. లేక పోలీస్ యాక్ట్ ఉన్నట్లు నామమాత్రంగా ప్రకటించారా... ఏది ఏమైనా శాంతి భద్రతల విషయంలో మూడు ధర్నాలు జరగడం గమనార్హం. అధికార పార్టీ వాళ్లు సైతం తమ కార్యకర్తపై హత్యాయత్నం జరిగిందంటూ ఆందోళన చేశారు. అసలు ఆందోళన చేసే వరకు పరిస్థితి ఎందుకు వచ్చింది? పోలీసులు సకాలంలో స్పందించలేదా...

2లో

పరిశ్రమల ఏర్పాట్లలో వేగం పెంచండి : కలెక్టర్ డా.సిరి

: జిల్లాలో 40 పరిశ్రమలకు ఒప్పం దాలు, 11కు శంకుస్థాపనలు పూర్తి

కర్నూలు, మే14, ప్రభాతవార్త :

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబం ధించిన పురోగతిపై జాయింట్ కలెక్టర్, పరిశ్రమల శాఖ, ఏపీఐఐసీ, నెడ్ క్యాప్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లాలో మొత్తం 40 పరిశ్రమలకు అవగాహన ఒప్పం దాలు కుదిరాయని, అందులో 11 పరిశ్రమలకు శంకుస్థాపనలు పూర్తయ్యా యని కలెక్టర్ తెలిపారు. మరో మూడు పరిశ్రమలు శంకుస్థాపనకు సిద్ధంగా

ఉన్నాయని, వాటికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మిగిలిన పరిశ్రమలకు కూడా దశలవారీగా శంకు స్థాపనలు పూర్తి చేసేలా ప్రణాళి కాబద్ధంగా ముందుకు సాగాలని ఆదేశిం చారు. విండ్, సోలార్ ప్రాజెక్టులకు సంబంధించి నాలుగు ప్రాజెక్టులకు ఇప్పటికే శంకుస్థాపనలు పూర్తయ్యా యని, మరో ఏడు ప్రాజెక్టులకు త్వరితగతిన శంకుస్థాపనలు నిర్వ హించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కోడుమూరు ఎం ఎస్ ఎం ఈ ప్రాజెక్టుకు భూమి కేటాయింపును వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్, డిఆర్వోలను ఆదేశించారు. మంత్రాలయం సందర్శనకు వచ్చే ప్రముఖుల సౌకర్యార్థం పరిసర ప్రాంతాల్లో హెలిపాడ్ ఏర్పాటుకు అవసరమైన భూమి సేకరణపై చర్యలు చేపట్టాలని ఆదోని సబ్ కలెక్టర్‌కు సూచించారు. దూపాడు-బేతంచెర్ల రైల్వే లైన్ ఏర్పాటు, ఓర్వకల్లు వద్ద మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేయాలని ఏపీఐఐసీ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అశోక్ కుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, ఆదోని సబ్ కలెక్టర్ ఇంచార్జి మధుసూదన్ రెడ్డి, నెడ్ క్యాప్ అధికారి దేవేంద్ర పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం..!

- త్వరలోనే బైపాస్ రోడ్డుకు భూమిపూజ చేస్తాం - పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి..

గడివేముల, మే 14, ప్రభాతవార్త; దేవాలయాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. మండలం లోని బూజునూరు గ్రామ పంచాయతీ మజారా గ్రామమైన గ్రంధివేముల గ్రామంలో టీడీపీ మండల కన్వీనర్ పంట దిలీప్‌కుమార్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు నీటి సంఘం ప్రెసిడెంట్ పంట రామచంద్రారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ఎస్.వి.రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రంధివేముల గ్రామంలో రూ.కోటి నిధులతో శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీ రామలింగేశ్వర వేణుగోపాల ఆలయాల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కోటి రూపాయల నిధులతో శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ రామలింగేశ్వర, వేణుగోపాల ఆలయ పునర్నిర్మాణ పనులను వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గంలో రూ.17.43 కోట్ల నిధులతో ఆలయాల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశామన్నారు. గడివేముల మండలంలోని శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.2.43 కోట్లు మరియు గ్రంధివేముల గ్రామంలో రూ.కోటి రూపాయలతో శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ రామ లింగేశ్వర, వేణుగోపాల ఆలయాల నిర్మాణానికి, దుర్వేసి గ్రామంలో రూ.30 లక్షలతో సుంకులమ్మవ్వ ఆలయం, బొల్లవరం గ్రామంలో రూ.20 లక్షలతో ఆలయ నిర్మాణానికి నిధులు మంజూర య్యారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ నుంచి మండలంలో కొన్ని గ్రామాల్లో ఆలయాల నిర్మాణానికి ప్రతిపాదన పంపించామన్నారు. ఓర్వకల్లు మండలంలో కాల్వబుగ్గ మరియు కనమడకల మరియు గుమీతం తండా గ్రామాల్లో ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశామన్నారు. కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితోనే సాధ్యమన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే తిరుమల తిరుపతి బోర్డు మెంబర్‌గా ఉండి ఏ ఒక్క ఆలయాన్ని కూడా అభివృద్ధిచేయలేదన్నారు. గడివేముల లో బైపాస్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు దేశం సత్యనారాయణరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి మూలపెద్దమ్మ దేవస్థానం చైర్మన్ రమణారెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్లు షణ్ముఖరెడ్డి, రమణారెడ్డి, టీడీపీ నాయకులు రమణారెడ్డి, మాజీ సర్పంచ్ జమాల్‌బాషా, సుదర్శన్‌రెడ్డి, జయ ప్రకాష్‌రెడ్డి, ఒడ్డు లక్ష్మీదేవి, సుభద్రమ్మ, హైమావతమ్మ, రాచమల్లు శ్రీనివాసులు, కంది శ్రీనివాసులు, అంగజాల శ్రీనివాసయాదవ్, సుకుమార్ చారి, గిరి, గంజర్ల గణేష్‌రెడ్డి, రాజునాయక్, రంగస్వామినాయక్, భాస్కర్ యాదవ్, ఐటీడీపీ బీవీఎన్ రాజు, టీడీపీ నాయకులు, ఆలయ సిబ్బంది రామసుబ్బయ్య, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ కళాశాల ప్రవేశాలకు నేడు చివరితేది

బేతంచెర్ల, మే 14, ప్రభాతవార్త: మండల పరిధిలోని గోర్‌మాన్ కొండ వద్ద గల ఏపీ మోడల్ స్కూల్ నందు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చేరేందుకు 15వ తేది చివరితేది అని ప్రిన్సిపాల్ మరియదాస్ గురువారం తెలిపారు. మండలంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల నందు 10వ తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆన్‌లైన్‌ద్వారా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికి ధరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

అంబేడ్కర్ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలి

మంత్రాలయం, మే 14, ప్రభాతవార్త; మంత్రాలయం పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ భవన నిర్మాణానికి తక్షణమే రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని బహుజన సేన సమితి రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం నాగేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్‌కు సమితి తరపున వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గడ్డం నాగేంద్ర మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి, సామాజిక మరియు విద్యా పరమైన కార్యక్రమాల నిర్వహణకు మంత్రాలయంలో ఒక భవనం అత్యంత ఆవశ్యకమని తెలిపారు. మంత్రలయం ఒక ప్రధాన ఆధ్యాత్మిక మండలకేంద్రం కావడంతో ఇక్కడి బహుజన బిడ్డలకు, విద్యార్థులకు గ్రంథాలయం, సామాజిక సమావేశాల కోసం ఈ భవనం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శాంతరాజు, బహుజన సేన సమితి నాయకులు సమీర్, తిమ్మప్ప, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి

కొత్తపల్లి, మే 14, ప్రభాతవార్త: సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషిచేయాలని డిప్యూటి తహాశీల్దార్‌లు అరుణ, పెద్దలు అన్నారు. వారు గురు వారం మండల పరిధిలోని శివపురం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ గతవారం సమస్యలపై వచ్చిన అర్జీలు పరిశీలించి లబ్దిదారులతో చర్చించి వాటి సమస్యలు పరిష్కరించేందుకు గ్రామసభ నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామాల్లో సర్పంచులు లేని కారణంగా ప్రజల సమస్యలు పరిష్కరించే బాధ్యత అందరిపై ఉందన్నారు. అధికారులు తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

పాములపాడు, మే 14, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో కరివేన గ్రామానికి చెందిన మహేష్ అనే వ్యక్తికి తీవ్రగాయాలు కావడంతో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పాములపాడు ఎస్ఐ తిరుపాలు తెలిపిన వివరాల మేరకు కరివేణ గ్రామానికి చెందిన బి మహేష్ కరివేణ నుండి కర్నూలు వైపు మోటార్ సైకిల్‌పై వెళ్తూ రుద్రవరం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై డివైడర్‌ను ఢీకొనడంతో మహేష్‌క తీవ్రగాయాలు అయ్యాయి. నేషనల్ హైవే అంబులెన్స్‌ద్వారా చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

24 కోట్ల 30 లక్షలతో కొంటె.. 128 కోట్లు ఫ్రాడ్ ఎలా జరుగుతుంది..?

: వైసీపీ పట్టణ అధ్యక్షుడు దేవా..

ఆదోని, మే 14, ప్రభాతవార్త : ఆదోని పట్టణంలో జగనన్న కాలనీ 24 కోట్ల 30 లక్షలతో కొనుగోలు చేస్తే 128 కోట్లు ఎలా ఫ్రాడ్ జరుగుతుంది ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అని వైసిపి పట్టణ అధ్యక్షుడు దేవా అన్నారు. గురువారం ఏర్పాటు చేశారు విలేకర్ల సమావేశంలో ఆదోని వైఎస్ఆర్సిపి పార్టీ పట్టణ అధ్యక్షులు బి దేవా మాట్లాడుతూ ఆదోని శాసనసభ్యులు పార్థసారథి మొన్న జరిగినటువంటి మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో పొదుపు గ్రూపు సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మా వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి గురించి ప్రస్తావన చేశారు జగనన్న కాలనీ కి భూములు ఇచ్చినటువంటి రైతుల దగ్గర నుంచి అక్రమంగా అగ్రిమెంట్లు రాసుకొని రైతుల దగ్గర డబ్బులు తిన్నారని తప్పుడు ఆరోపణలు చేయడం జరిగింది గతంలో సబ్ కలెక్టర్ వారం రోజుల్లో జగనన్న కాలనీకి సంబంధించిన 178 ఎకరాల భూమిని 24 కోట్ల 30 లక్షల నేరుగా రైతుల నుంచి ఎకరాకు 13 లక్షల 50 వేల రూపాయల ప్రకారం భూమి కొనడం జరిగింది మరి పార్థసారథి జగనన్న కాలనీలో 128 కోట్ల రూపాయలు అక్రమం జరిగిందని గతంలో అన్నారు మరి మొన్న మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో మరో రకంగా జరిగిందని చెప్పడం జరుగుతుంది జగనన్న కాలనీ 24 కోట్ల 30 లక్షలతో కొంటె 128 కోట్లు ఎలా ఫ్రాడ్ జరుగుతా ఉంది అది పార్థసారథి చెప్పాలి ప్రజలకు ఎందుకంటే ఆర్టిఐ యాక్ట్ ద్వారా ఎవరు పోయినా ఆర్టిఐ ఇన్ఫర్మేషన్ యాక్ట్ ద్వారా తీసుకోవచ్చు ప్రభుత్వం ఎవరి ప్రళయం లేకుండా నేరుగా రైతుల నుంచి భూమి కొంటె సాయి ప్రసాద్ రెడ్డి కి ఎలా సంబంధం ఉంటుందో ఒకసారి చెప్పాలి సాయి ప్రసాద్ రెడ్డి రైతుల ద్వారా అగ్రిమెంట్లో రాసుకున్నారని చెప్పడం జరిగింది ఒకరినైనా నిరూపించగలవా నీ కూటమినేతలే సాదీ రావుఫ్ గారు 10 లక్షల రూపాయలు నీకు ఇచ్చామని 50 లక్షలు డిమాండ్ చేశాడని పత్రిక ముఖంగా మీడియా ముఖంగా ప్రజలందరకూ ఆయన మీడియా ద్వారా చెప్పడం జరిగింది మీ అనుచరుడైనటువంటి డాక్టర్ కిరణ్ కుమార్ హాస్పిటల్ లో పనిచేస్తున్నటువంటి కొంతమంది ఎస్ కే డి కాలనీలో ఒక ప్లాటు దొంగ రిజిస్టర్ చేసుకోలేదా ఐదెకరాల భూమిని కబ్జా చేయలేదా మీ అనుచరులు దొంగే దొంగ దొంగ అన్నట్టుంది పార్థసారథి వ్యవహారం ఆదోనికి అభివృద్ధి చేసే సత్తా లేక గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ కాలయాపన చేస్తూ ఉన్నారు ఈ గడిచిన రెండు సంవత్సరాల్లో ఆదోనికి ఏం చేశారో ఏం చేస్తారో ఆదోని ప్రజలందరికీ తెలపాలి కదా అది విస్మరించి కాలయాపన చేయడం తగదన్నారు అభివృద్ధి చేసే సత్తా లేకపోతే తక్షణమే తమ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరావడం జరిగింది తప్పులన్నీ నువ్వు చేస్తూ ఆ తప్పుల్ని కప్పపించుకునే దానికోసం డైవర్ట్ పాలిటిక్స్ ఉపయోగిస్తూ ఆదోని అభివృద్ధిని పక్కన పెడుతూ ముందుకెళుతున్నారు నియోజకవర్గంలో నీళ్ల కోసం కొట్లాటలు గలాటలు జరుగుతా ఉంటే కూడా కనీసం మీకు చీమకుట్టినట్టు ఆయన కూడా లేదు దొంగతనాలు దోపిడీలు నియోజకవర్గంలో విచ్చలవిడిగా చెలరేగుతా ఉంటే కళ్ళుండి గుడ్డివాడిలా చెవులు ఉండి చెవిటి వాడిలా ప్రవర్తిస్తున్న నీ తీరును ఆదోని ప్రజలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు ఇకనుంచి అయినా మేలుకో ఆదోని ప్రజలు నీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్లాలని హెచ్చరించారు.

విద్యా సంస్థలకు చెందిన బస్సులను తనిఖీ చేసిన ఎం.వి.ఐ క్రాంతి కుమార్



డోన్, మే 14, ప్రభాతవార్త : డోన్ నియోజకవర్గం లోని పరిధిలో ఉన్నటువంటి విద్యా సంస్థలకు చెందిన స్కూల్ బస్సులను గురువారం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ తనిఖీ చేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రావణా శాఖ ఆదేశాల మేరకు దాడులు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని స్కూల్ బస్సుల ఫిట్నెస్ అత్యవసర భద్రత పరికరాలు ఫైర్స్ సేఫ్టీ వ్యవస్థలు ఎమర్జెన్సీ ఎగ్జిట్ లో డ్రైవర్ అర్హతలు తదితర అంశాలపై సమగ్రంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు కావున విద్యా సంస్థల యజమానులు తప్పనిసరిగా స్కూల్ బస్సులను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు ఇప్పటివరకు కేవలం 60 శాతం బస్సులు మాత్రమే తనిఖీలు పూర్తి చేసుకున్నయని ఇంకా మిగిలిన అనేక స్కూల్ బస్సులు తనిఖీలకు హాజరు కాలేదని తెలిపారు తనిఖీలలో లోపల గుర్తించిన కొన్ని బస్సులకు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

దిరామ్‌కో సిమెంటు సేవలు ప్రశంసనీయం

నంద్యాల, మే 14, ప్రభాతవార్త ప్రతినిది : నంద్యాల పట్టణంలోని వసతి గృహాలో మరుగుదొడ్ల నిర్మాణముకు సహకరించి దిరామ్‌కో సిమెంటు కంపెనీ సేవలు ప్రశంసనీమని జిల్లా కలెక్టరు రాజకుమారి చెప్పారు. దిరామ్‌కో సిమెంటు కంపెనీ సహకారముతో నంద్యాల పట్టణంలోని 1,2 ప్రభుత్వం సెసియల్వఎల్పేరు వసతి గృహాల్లో 14.53లక్షలతో కొలిమిగుండ్ల దిరామ్‌కో సిమెంటు లిమిటెడ్ జియస్ఆర్ యూనిట్ సహకారములో 14.53లక్షలతో ఈనిర్మాణము చేపట్టామని చెప్పారు.

నేడు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ రాక

బేతంచెర్ల, మే 14, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ అవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించుకోవడంలో భాగంగా ఈనెల 19న డోన్ నియోజకవర్గంలో నిర్వహించుకునే మినీ మహానాడు కార్యక్రమం విజయవంతం చేయడంపై చర్చించేందుకు శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయానికి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ రానున్నట్లు టీడీపీ కార్యాలయం తెలిపింది. మండలంలోని కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉదయం 10 గంటలకు టీడీపీ కార్యాలయం వద్దకు చేరుకోవాలని వారు కోరారు.

దళిత క్రైస్తవులు అన్ని రంగాల్లో రాణించాలి

- బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ

మంత్రాలయం, మే 14, ప్రభాతవార్త; దళిత క్రైస్తవులు అన్ని రంగాల్లో రాణించాలని, రాజకీయ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అన్ని రంగాల్లో రాణించాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గురువారం మంత్రాలయంలోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్ ఓల్డ్ గ్రౌండ్‌లో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన దళిత క్రైస్తవుల రాజకీయ చైతన్య సభ విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా వందలాది మంది ప్రజలు, పార్టీ శ్రేణులు తరలివచ్చి సభను జయప్రదం చేశారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు పి.బాలస్వామి, ఏపీ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు. దళిత క్రైస్తవులు తమ రాజకీయ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. రాజ్యాధికారం ద్వారానే బహుజనుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పిలుపునిచ్చారు. ఈ చైతన్య సభ కేవలం ఒక రాజకీయ కార్యక్రమం కాకుండా బీఎస్పీ, ఎంఆర్‌పీఎస్, బీఎస్ఎస్‌ల సంయుక్త భాగస్వామ్యంతో ఒక ప్రజా ఉద్యమంలా సాగిందన్నారు. అట్టడుగు వర్గాలు రాజకీయంగా ఎదిగినప్పుడే సామాజిక న్యాయం సాధ్యమని నేతలు నొక్కి చెప్పారు. రాబోయే రోజుల్లో దళిత క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం, వారి రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ఉమ్మడి పోరాటాలు చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా బీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అమ్రేష్ మాట్లాడుతూ దేశంలో మతం మారినంత మాత్రాన దళిత సామాజికవర్గానికి వివక్షత అంటరానితనం అన్నది ఎప్పటికీ పోదు అని, దళి క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలన్నారు. 1950 ఆర్టికల్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గడ్డం నాగేంద్ర, వై.పి.నాగరాజు, హుసేని, శ్రీవిముక్తి పీఓడబ్ల్యూ సుజ్ఞానమ్మ, హ్యూమన్ రైట్స్ వైస్ చైర్మన్ చంద్రకళ, ఎమ్మార్పీఎస్ నాయకులు గిద్దయ్య, క్రైస్తవ సంఘాల నాయకులు ప్రకాశం, ఆనంద్‌బాబు, శాంతరాజు, జైపాల్, చిదానంద, ఇజ్రాయిస్, యోహాను, ఇవాంజెలిస్ట్, పీఎం శేఖంర, బహుజన సమాజ్ పార్టీ జిల్లా నాయకులు అరుణ్‌కుమార్, బొగ్గుల వనమన్న, బోయ రవికుమార్, రామలింగయ్య, సుంకన్న, నియోజకవర్గ నాయకులు కొమ్ము రమేష్, ఫయాజ్‌బాషా, అబ్రహం, యాకోబు, సుధా, మండల గ్రామస్థాయి కార్యకర్తలు, గ్రామపెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జాతీయ స్థాయి తైక్వాండోలో పథకాలు సాధించాలి

కర్నూలు స్పోర్ట్స్, మే 14, ప్రభాతవార్త : ఈనెల 15 నుండి 17 వరకు తెలంగాణ రాష్ట్రం గద్వాల జిల్లాలో నిర్వహించే జాతీయ స్థాయి టైక్వాండోపోటీలకు ఎంపికైన క్రీడాకారు లకు అభినందించడం జరిగింది కర్నూలు జిల్లా నుండి ఎంపికైన 20 మంది క్రీడాకారులు జాతీయ స్థాయి టైక్వాండో పోటీలలో పాల్గొనడం జరుగుతుంది. స్థానిక టౌన్ మోడల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఒలంపిక్ సంఘ ప్రతినిధులు జి.శ్రీనివాసులు, సునీల్ కుమార్, పాల్గొని రాష్ట్ర జట్టు తరపున పాల్గొనే క్రీడాకారులను అభినందించారు. వారు మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీలలో మన రాష్ట్ర క్రీడాకారులు పథకాలతో తిరిగి రావాలని తమ ప్రతిభను జాతీయస్థాయిలో కనబరచాలన్నారు ఆర్చరీ సెక్రెటరీ నాగరత్నమయ్య యోగా సెక్రెటరీ అవినాష్ ఫిజికల్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం మరియు టైక్వాండో కార్యదర్శి సతీష్ కుమార్ పాల్గొన్నారు.

యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయానికి విరాళం

బనగానపల్లె, మే 14, ప్రభాతవార్త: మండలంలోని ఎర్రమల కొండల్లో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానానికి హైదరాబాద్‌కు చెందిన శ్రీ హరినాథ్ రెడ్డి దంపతులు రూ.21,000లను విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ చైర్మన్ బండి మోహేశ్వర రెడ్డి, ఆలయ ఈవో పాండురంగారెడ్డికి అందించారు. అనంతరం దాత దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, రాఘవేంద్ర శర్మ, లోకనాథ్ శర్మ, దేవేంద్ర శర్మ, ప్రవీణ్ శర్మ పాల్గొన్నారు. అలాగే ఆలయ సిబ్బంది రమేష్, బాబు, ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

ప్రజా సమస్యల పరిష్కారవేదికను సద్వినియోగం చేసుకోవాలి

ఆళ్లగడ్డ, మే 14, ప్రభాతవార్త: ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నేటి నుండి నాలుగు శుక్రవారంలు ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మీ ఫంక్షన్‌హాల్ నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు నిర్వహించే గ్రీవెన్స్ కార్య క్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కిశోర్, తహశీల్దార్ జ్యోతిరత్నకుమారి, ఎంపీడివో నూర్జహాన్‌లు తెలిపారు. గురువారం మున్సిపల్ ఆఫీస్‌లో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారవేదికకు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా స్వయంగా హాజరుకావడం జరుగుతందని అలాగే ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గ్రీవెన్స్‌లో పాల్గొంటారన్నారు. గతంలో జిల్లా కేంద్రానికి వెళ్లి తమ సమస్యలు చెప్పుకోలేని వారు ఇప్పుడు తమ నియోజకవర్గ కేంద్రంలోనే నేరుగా కలెక్టర్ దృష్టికి తీసుకురావచ్చన్నారు. పట్టణంలోని డ్రైనేజీ, తాగునీరు, పారిశధ్యం వంటి మున్సిపల్ సమస్యలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని భూ వివాదాలు, పట్టాదారు పాసుపుస్తకాలు, ఉపాధిహామి పథకం మరియు సంక్షేమ పథకాలకు సబంధించిన పెండింగ్ ధరఖాస్తులపై ఈగ్రీవెన్స్‌లో ప్రత్యేక దృష్టిసారిస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ రాక నేపథ్యంలో సాధ్యమయినంతవరకు అర్జీలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సాంకేతిక కారణాలతో పెండింగ్‌లో ఉన్నవాటికి నిర్ణిత కాలపరిమితి నిర్ణయించి పరిష్కరిస్తామన్నారు. అవకాశాన్ని ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ఏమైంది..!

(మొదటి పేజీ తరువాయి) : పోలీసులు స్పందించిన తీరుపై అధికార పార్టీ నాయకులు సంతృప్తి చెందలేదా.. అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇక వైఎస్ఆర్సిపి కార్యకర్త బాలు ను పోలీసులు వేధించారంటూ.. పోలీసులపై బహిరంగ విమర్శలు చేస్తూ వైఎస్సార్ సీపీ ధర్నా చేసింది. మరి ఇందులో వారి ఆరోపణలే నిజమా.. లేక పోలీసులపై అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారా.. ఇక సందిట్లో సడే మీయా లాగా కోడుమూరు కు చెందిన వారు అక్కడ ఎస్సై ఎర్రి స్వామిని సస్పెండ్ చేయాలంటూ.. ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. వారు ఏకంగా పోలీసులు డౌన్ డౌన్ అంటూ నినదించారు. మరి ఈ ధర్నాలను పోలీస్ యాక్ట్ అడ్డుకోలేకపోయిందా.. లేదా యాక్ట్ అమలు చేయడంలో పోలీసులు విఫలమయ్యారా.. అనే చర్చ బహిరంగంగా జరిగింది. అమలు చేయలేని పక్షంలో ఇలాంటి యా యాక్టు అమలులో ఉందంటూ ప్రకటించకపోవడమే సమంజసమని ప్రజా సంఘాలు బహిరంగంగా మాట్లాడుతున్నాయి.

పోలీసుల వేధింపులు ఆపాలంటూ.. వైసీపీ.. భారీ నిరసన..!

(మొదటి పేజీ తరువాయి) : పోలీసు వ్యవస్థపై గౌరవం ఉన్నప్పటికీ, కొందరు అధికారులు అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి లోనై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. టిడిపి నేతల ప్రేరణతో వైసీపీ శ్రేణులను ఇబ్బందులకు గురిచేయడం మానుకోవాలని హెచ్చరించారు. వైసీపీ యువజన విభాగ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కూడా తీవ్రస్థాయిలో స్పందించారు. కర్నూలులో కొందరు పోలీసులు తమ హద్దులు దాటి వ్యవహరిస్తున్నారని, కార్యకర్తల ఇళ్ల వద్దకే వెళ్లి భయపెట్టే పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. రాజకీయ కక్షసాధింపుతో తప్పుడు కేసులు పెడితే భవిష్యత్తులో తగిన రాజకీయ సమాధానం తప్పదని హెచ్చరించారు. 2029లో వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు ప్రజలను వేధించిన ప్రతి ఒక్కరినీ ప్రజాస్వామ్యపరంగా నిలదీస్తామని అన్నారు. వైసీపీ యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి తన ప్రసంగంలో మంత్రి టీజీ భరత్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజల అభివృద్ధి కోసం ఇచ్చిన పదవిని ఉపయోగించకుండా రాజకీయ ప్రత్యర్థులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. జిల్లాలో అవినీతి పెరిగిపోయిందని, ప్రభుత్వాసుపత్రి నుంచి మున్సిపల్ కార్పొరేషన్ వరకు అనేక వ్యవస్థల్లో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు. ప్రజా సమస్యలను పక్కనబెట్టి కక్షసాధింపు రాజకీయాలు చేయడం ప్రజలు గమనిస్తున్నారని, భవిష్యత్తులో తగిన తీర్పు ఇస్తారని అన్నారు. ప్రస్తుత పాలనలో అమాయకులపై ఫ్యాక్షన్ రాజకీయాలు కొనసాగుతున్నాయని బైరెడ్డి సిద్ధార్థరెడ్డి విమర్శించారు. ప్రజలు దశాబ్దాల పాటు గుర్తుంచుకునే అభివృద్ధి చేయాల్సింది పోయి, ప్రత్యర్థులపై ఒత్తిడి తేవడం ద్వారా పాలన కొనసాగించడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తన వైఖరి మార్చుకుని ప్రజా సమస్యలు, ఉపాధి, అభివృద్ధిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ధర్నా, ర్యాలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కర్నూలు పోలీసులు నగర వ్యాప్తంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ముఖ్య కూడళ్ల వద్ద అదనపు పోలీసు బలగాలు మోహరించగా, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక మార్గదర్శకాలు అమలు చేశారు. కార్యక్రమం ప్రశాంతంగా ముగిసినప్పటికీ, రాజకీయ వాతావరణం మాత్రం మరింత వేడెక్కింది. ఈ నిరసనలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, యువజన నాయకులు, మహిళా విభాగ ప్రతినిధులు, జిల్లా స్థాయి కార్యకర్తలు పాల్గొని వైసీపీ శక్తిని ప్రదర్శించారు. కర్నూలులో ఈ ధర్నా రాజకీయంగా కీలక చర్చకు దారితీస్తుండగా, రానున్న రోజుల్లో అధికారప్రతిపక్షాల మధ్య విమర్శల యుద్ధం మరింత ముదిరే సూచనలు కనిపిస్తున్నాయి.

జలచౌర్యానికి.. అక్రమ విద్యుత్ కనెక్షన్లు..!

(మొదటి పేజీ తరువాయి) : ఇస్తున్నా పట్టించుకునే నాథుడే లేదని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేరుగా ఎల్ఎల్‌సీ కాలువ నుంచి విద్యుత్ కనెక్షన్ల ద్వారా జలచౌర్యానికి పాల్పడుతున్నా సంబంధిత ఎల్ఎల్‌సీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం విమర్శలకు దారి తీస్తోంది. ప్రతియేటా విద్యుత్ శాఖ అధికారులు ఎల్ఎల్‌సీ కాలువ నీటి జలచౌర్యానికి 50 నుంచి 80 వరకు అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఇస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఇస్తూ జలచౌర్యాన్ని ప్రోత్సహిస్తున్నా విద్యుత్‌శాఖ అధికారులపై చర్యలు తీసుకుని ఆయకట్టు భూములకు సక్రమంగా సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. **బోర్లు, బావులు ఉన్న రైతులకే ఉచిత విద్యుత్ కనెక్షన్లు–** నారాయణరెడ్డి, తహసీల్దార్, హాలహర్వి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టింది. అయితే ఈ ఉచిత విద్యుత్ పథకం బోర్లు, బావులు ఉన్న రైతులకు మాత్రమే వర్తిస్తోంది. తన అనుమతి లేకుండా విద్యుత్ శాఖ అధికారులు ఎల్ఎల్‌సీ కాలువ నీటి జలచౌర్యానికి అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నట్లు తమదృష్టికి వచ్చింది. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్రమ విద్యుత్ కనెక్షన్లపై చర్యలు తీసుకుంటాం.

జెసిబి వాహనాలకు జరిమానా..

డోన్, మే 14, ప్రభాతవార్త : జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమతులు లేకుండా జెసిబి వాహనాలను తరలిస్తున్న సమాచారం మేరకు అర్బన్ సీఐ ఇంతియాజ్ భాష రూరల్ సీఐ రాకేష్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో దాడులు చేసి జెసిబి వాహనాలను సీజ్ చేసి వాటి పైన లక్ష రూపాయలు జరిమానా విధించినట్లు వారు తెలిపారు అదేవిధంగా వాహనాలు నడిపితే వారికి ఇదే గతి ఉంటుంది అని తెలిపారు కావున వాహనదారులు తప్పనిసరిగా వాహనానికి ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని అదేవిధంగా ప్రతి వాహనానికి బీమా సౌకర్యం కలిగి ఉండాలని వారు తెలిపారు అదేవిధంగా రహదారులలో రాంగ్ రూట్లో వచ్చి ప్రమాదాలకు గురి కావద్దని వాహనాల డ్రైవర్లకు సూచించారు అదేవిధంగా ప్రతి వాహనం రోడ్డుపైకి వస్తుందంటే వాటికి పైన సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు చూసుకొని డ్రైవర్ కూడా లైసెన్స్ తీసుకొని రోడ్ ఎక్కాలని అంతేగాని లైసెన్స్ లేకుండా రాంగ్ రూట్లో వస్తూ ప్రమాదాలకు గురి చేస్తూ ఇబ్బందులు గురికావడం మంచిది కాదని హెచ్చరించారు.

మిరప పంట సాగుపై రైతులకు అవగాహన

వెల్దుర్తి, మే 14, ప్రభాతవార్త : వెల్దుర్తి మండలంలోని రామళ్ళకోట గ్రామంలో గురువారం మిరప పంటలో సస్య రక్షణ చర్యలు, పంట యాజమాన్యం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన అధికారి రాజకృష్ణరెడ్డి , కె.వి.కె బనవాసి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాఘవేంద్ర చౌదరి , మండల వ్యవసాయ అధికారి అక్బర్ భాషా , ఉద్యాన అధికారి నరేష్ కుమార్ రెడ్డి , రైతు సేవ కేంద్ర సిబ్బంది తనూజ గ్రామ రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ మిరపపంటలో రసం పీల్చే పురుగులు, తామర పురుగులు, నల్లి వంటి కీటకాల నివారణకు సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పసుపు స్టిక్కీ ట్రాప్స్ ఏర్పాటు, సమతుల్య ఎరువుల యాజమాన్యం మరియు అవసరాన్ని బట్టి పురుగుమందుల వినియోగంపై రైతులకు వివరించారు. జిల్లా ఉద్యాన అధికారి రాజకృష్ణ రెడ్డి ఉద్యాన శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న సబ్సిడీ పథకాలు, రైతు సంఘాల ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. గ్రామ రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని పంట సంరక్షణపై పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

ఎన్యుమరేషన్ ను త్వరితగతిన పూర్తి చేయండి

: ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి



వెల్దుర్తి, మే 14, ప్రభాతవార్త : వెల్దుర్తి మండలం లోని యల్.నగరం గ్రామపంచాయతీలో ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి డిప్యూటీ ఎంపీడీవో రవి కిషోర్ తో కలిసి గురువారం పర్యటించారు. లక్ష్మినగరం పంచాయతీలోని ఎల్.త్నాడా, దాసరిదొడ్డి, రత్నపల్లి గ్రామ పంచాయతీలో ఎంపీడీఓ పర్యటించారు ఇళ్ల గనన ఏనుమరేషన్ ఆయన పరిశీలించారు. త్రాగునీటి, పారిశుధ్యపు పనులను ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రవి కిషోర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మునేయ్య , విఆర్ఓ కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయానికి రూ.25,116 విరాళం..

బనగానపల్లె, మే 14, ప్రభాతవార్త : మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి హైదరాబాద్‌కు చెందిన కీ.శే. డా. మామిళ్ల రంగప్ప గారి జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని అశ్వత్తమ్మ, కుమారుడు డా. మురళీ మోహన్, కోడలు డా. శారద మరియు కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి నిమిత్తం రూ.25,116 నగదును విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేద పండితులకు అందించారు. అనంతరం దాతలను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత తీర్థ ప్రసాదాలను అందజేశారు.

నీటి ముంపు భాధితుల సమస్యను ఎం.పి. దృష్టికి తీసుకెళుతా..

నందికొట్కూరు, మే 14, ప్రభాతవార్త: శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కొరకు సర్వస్వం కోల్పోయిన నీటి ముంపు భాధితులు తమకు 98 జీవో ద్వారా న్యాయం చేయాలని కోరుతు గత 50 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు నందికొట్కూరు నియోజకవర్గం సీనియర్ రాజకీయ నాయకుడు, రిటైర్డ్ ఏడిఏ చెరుకు ఆశోకరత్నం సంఘీభావం తెలిపారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ఇవాళ రాష్ట్రంలో పోతిరెడ్డిపాడు, హెచ్ఎన్ఎస్ఎస్, ప్రాజెక్టు, ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ కొరకు దాదాపు 9లక్షల హెక్టార్ల భూమికి సాగునీరు, లక్షలాధి మందికి తాగునీరు, 1470 మెగావాట్ల విధ్యుత్‌లో ఆధాయం త్యాగ ఫలితాలే అని గుర్తు చేశారు. వారికి రావలసిన హక్కు 98 జీవో హామీని అమలు చేసి ఆదుకోవాలన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి, సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి వారి నుండి న్యాయం జరిగేలా కోరుతామని ఆయన తెలిపారు. ఈ రిలే దీక్షలో జయన్న, జమ్మన్న, మురళీ, స్వామన్న, నాగన్న. సాలమ్మ, రాణి, నాగసుంకన్న తదితరులు పాల్గొన్నారు.

బిక్షాటన చేసిన నీటి ముంపు భాధితులు :

98 జీవో ద్వారా తమకు న్యాయం చేయాలని 50 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న శ్రీశైలం ప్రాజెక్టు నీటి ముంపు భాధితులు గురువారం బిక్షాటన చేసి తమ నిరసన తెలిపారు.

బడి బయటి పిల్లలను బడిలో చేర్పించండి

- జిల్లా విద్యాశాఖ అదికారి జనార్ధన్‌రెడ్డి

నంద్యాల హాస్పటల్, మే 14, ప్రభాతవార్త: పట్టణంలో బడి పిలుస్తుంది కార్యక్రమంలో బాగంగా వైయస్సార్ నగర్, బుడగజంగాల కాలనీ, నందమూరి నగర్ నందు జిల్లా విద్యాశాఖ అదికారి జనార్ధన్‌రెడ్డి వాడవాడలు (ఇంటింటికి) పర్యటించి బడి బయట పిల్లలు బడిలో ఉండాలని అవగాహన కల్పించారు. చేశారు. ఆయన మాట్లాడుతు బడి బయటి పిల్లలను బడిలో చేర్పించాలని, చేరిన వారికి ప్రభుత్వం ఉచిత యూనిఫారం, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్యా బోధన అన్ని ఉచితంగా అంధివ్వడం జరుగుతుందని చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బుడగ జంగాల కాలనీలో బడి బయట చిన్నారులు అధికంగా ఉన్నారని, వారికి బాల్య వివాహాలు చేస్తున్నారని ఇది చట్ట రిత్యా నేరమని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం బుడగజంగాల పిల్లల చదువు కొరకు ఒక ప్రత్యేక హాస్టల్‌ను ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉచితంగా అన్ని సౌకర్యాల కల్పిస్తున్నదని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిఒపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాదికారి బ్రహ్మనాయక్, వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులుచ పీఆర్పీలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్సిడిపై యంత్ర పరికరాలు

జూపాడుబంగ్లా, మే 14, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల కొరకు ఈ నెల 19న వరకు రైతులు దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం కల్పించిందని రైతులు వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని మండల వ్యవసాయశాఖ అధికారి క్రిష్ణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ట్రాక్టర్స్, మినీ ట్రాక్టర్స్, ట్రాక్టర్ పరికరాలు, వ్యవసాయ పనిముట్లు, బావిలర్స్, తైవాన్ స్ప్రియర్స్, రోటవేటర్స్ మరియు టిల్లర్స్ మొదలగు వ్యవసాయ పరికరాలు చిన్న సన్నకారు రైతులు మరియు ఎస్సీ,ఎస్టీ రైతులు 50శాతం సబ్సిడిపైన మరియు ఇతర రైతులకు 40శాతం సబ్సిడితో అంధించబడుతుందని ఆయన తెలిపారు. ఈ పరికరాలు లబ్ది పొందుటకు కచ్చితంగా రైతులు రైతులు వ్యవసాయ భూమిని కలిగి ఉండాలి. గత సంవత్సరం వ్యవసాయపరికరాలు లబ్దిపొందినరైతులు అర్హులుకాదన్నారు. గతంలో పంట నమోదు తప్పని సరిగా చేసుకున్న రైతులు దరఖాస్తు చేసుకున్న రైతులు లాటరీ పద్దతి ద్వారా జిల్లా ఇన్‌ఛార్జ్ సమక్షంలో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక చేయబడుతుందని ఏఓ పేర్కొన్నారు. రైతులు మరింత సమాచారం కొరకు రైతు సేవా కేంద్రం సిబ్బందిని, ఏఓ ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

12వ పి.ఆర్.సి. కమీషన్ ఏర్పాటు చేయాలి

- రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు..

పత్తికొండ, మే 14, ప్రభాతవార్త : 12వ పి.ఆర్.సి. కమిటీని వెంటనే ఏర్పాటు చేసి 30 శాతం ఐ.ఆర్.ప్రకటించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు టి.కె.జనార్ధన్, రాష్ట్ర కార్యదర్శి ఐ.రాంమోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఎస్.టి.యు.ప్రాంతీయ కార్యాలయంలో మండల అధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీనియర్ నాయకులు సత్యనారాయణ, కుంపటి నారాయణ హాజరయ్యారు. ఈ సంధర్బంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తికావస్తున్న 2023 జూలై నుండి అమలు చేయాల్సిన 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయలేదని, రాష్ట్రంలో ఉపాధ్యాయ, ఉద్యోగులుచ, ఉద్యమాలు నిరసనలు తెలుపుతున్నప్పటికి ప్రభుత్వం పట్టించు కోవడంలేదని, ఇది ప్రభుత్వానికి మంచిది కాదని ఆయన హితువు పలికారు. ఇప్పటికే ప్రభుత్వం నాలుగు డీఏలను పెండింగ్‌లో పెట్టడం, ఐఆర్ పై ఎటువంటి ప్రకటన చేయక పోవడం దురదృష్టకరమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా అధికారంలోకి వచ్చిన తరువాత ఒకలా ప్రవర్తించడం ప్రభుత్వానికి తగదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పంధించి పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని, గురుకుల మరియు ప్రభుత్వ రంగ సంస్థల, సొసైటి తదితర ఉద్యోగడులకు పదవి విరమణ వయస్సు 62 ఏళ్ళకు పెంచాలని, కేంద్ర ప్రభుత్వం మెమో-57 ప్రకారం రాష్ట్రంలో ఉన్న 11 వేల ఉపాధ్యాయ, పోలీసు, ఓపిఎస్ అమలు చేయాలని, గత ప్రభుత్వ కాలం నుండి పెండింగ్‌లో ఉఎన్న ఉద్యోగుల సరెండర్ లీవ బకాయిల చెల్లింపు పై ఒక ప్రకటన చేసి రూట్ మ్యాప్ విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నాయకులు మారుతి, వెంకటేశ్వర్లు, బలరాముడు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ పి వి వ్యాక్సిన్ తప్పని సరిగా వేయించుకోవాలి

పత్తికొండ, మే 14, ప్రభాతవార్త: 14 సంవత్సరాలు నడుస్తున్న బాలికలు తప్పని సరిగా హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించుకోవాలని డాక్టర్.సుజాత తెలిపారు. హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలు గర్భాశయముఖ ద్వారా క్యాన్సర్ భవిషత్తులో రాకుండా ఈ వ్యాక్సిన్ వేస్తున్నట్లు డాక్టర్ తెలిపారు. వ్యాక్సిన్ ఇక రెండు రోజులు మాత్రమే వేయడం జరుగుతుందని కావున తల్లిదండ్రులు చొరవ చూపి తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ కల్పన, సూపర్‌వైజర్లు ప్రకాష్, వరలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

మహిళలు, చిన్నారుల రక్షణే ధ్యేయం -ఎస్సై మల్లికార్జున

తుగ్గలి, మే 14, ప్రభాతవార్త : ప్రజల రక్షణే పోలీసుల ప్రథమ కర్తవ్యమని, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, చిన్నారుల భద్రత పట్ల రాజీ పడే ప్రసక్తే లేదని జొన్నగిరి ఎస్సై మల్లికార్జున స్పష్టం చేశారు. గురువారం జొన్నగిరి పోలీసు స్టేషన్ పరిధిలోని బాటతాండా గ్రామంలో ఆయన పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. తండాలోనే ఎస్.ఐ. స్తానికులతో మమేకమై వారి సాధకభాదకాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతు ప్రస్తుతం సమాజంలో మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న నేరాలను అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా చూసుకోవాలని, ఏదైనా సమస్య తలెత్తితే తక్షణమే పోలీసులకు సమాచారం అంధించాలని సూచించారు. చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండటం ద్వారా నేరాలను అదుపు చేయవచ్చని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లక్ష్మినాయక్, రాము నాయక్, పోలీసు సిబ్బంది, తండావాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిషేధిత పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

నందికొట్కూరు, మే 14, ప్రభాతవార్త : మండలంలో ఎక్కడైన నిషేధిత పత్తివిత్తనాలు అమ్మితే కఠినచర్యలు తప్ప వని మండల వ్యవసాయశాఖ అధికారి హెచ్చరించారు. గురువారం పట్టణంలోని పలు ప్రైవేట్ విత్తనాలు అమ్మే దుకాణాలను వ్యవసాయశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. 5 విత్తన దుకాణాలలో ఎఫ్బి సైడు టాలరెంట్ ట్రైట్ టెస్ట్ చేసి విత్తనాల శాంపిల్స్ పరీక్ష నిమిత్తం ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. హెచ్‌టి పత్తి విత్తనములు నిలువ చేయడం అమ్మడం సాగు చేయడం చట్టరిత్యా విరుద్దం.హెచ్‌టి పత్తి విత్తనాలు ఎవరైనా నిషేధిత పత్తి విత్తనాలు అమ్మిన, నిలువ చేసిన చట్ట ప్రకారం చర్యలు తప్పవని వ్యవసాయశాఖ అధికారులు హెచ్చరించారు.

రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన నాయకులు



హొళగుంద, మే 14, ప్రభాతవార్త; కర్నూలు జిల్లాకు వచ్చిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి కె.జవహర్‌ను లింగంపల్లి మల్లికార్జున, మాజీ వైసెసర్పంచ్ వెంకటరాముడులు కలిశారు. ముందుగా శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో దళితులపైన జరుగుతున్న అన్యాయాలను ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు తెలియజేశారు. సానుకూలంగా స్పందించి త్వరలోనే ఆదోని డివిజన్‌లో పర్యటిస్తానని చెప్పారు.

మంత్రి టీజీ భరత్‌పై వైసీపీ నాయకుల అసత్య ఆరోపణలు

- ఎన్ వెంకటరామరాజు

కర్నూలు విద్య, మే 14, ప్రభాతవార్త: మంత్రి టీజీ భరత్‌పై వైసీపీ నాయకులు చేసిన ఆరోపణలు అర్థరహితమని, నిరాధారమైనవని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బ్రహ్మణ నాయకులు ఎన్ వెంకటరామరాజు తీవ్రంగా ఖండించారు. మంత్రి టీజీ భరత్ మంత్రి పదవి చేపట్టినప్పటి నుండి జిల్లాకు ఎన్నో పరిశ్రమలు తీసుకువచ్చారని అలాగే ఎప్పుడు లేనివిధంగా కర్నూలు నగరాన్ని అభివృద్ధి చేస్తున్నారని రామరాజు తెలిపారు. కర్నూలు నగరాభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు కావాలని మంత్రిపై ఆరోపణలు చేస్తున్నారని రామరాజు తెలిపారు.

సబ్సిడీకి ఎస్సీ,ఎస్టీ సన్న చిన్నకారు రైతులకు వ్యసాయయాంత్రీకరణ పరికరాలు

పగిడ్యాల, మే 14, ప్రభాతవార్త : సబ్సిడీకి ఎస్సీ,ఎస్టీ , సన్న ,చిన్నకారు, మహిళా రైతులకు 50శాతం సబ్సిడీకి, ఇతరులకు 40శాతం సబ్సిడీకి వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు రైతులకు అందజేయడం జరుగుతుందనీ మండల వ్యవసాయ శాఖ అధికారి డి.మురళీధర్ అన్నారు. ఆయన గురువారం మాట్లాడుతూ సొంతభూమి ఉన్నరైతులు ఆర్ఓఎఫ్ఆర్ పత్రాలు ఉన్న రైతులు, సిసిఆర్‌సి కార్డు కలిగి ఉన్న కౌవులు రైతులు, గత మూడు సంవత్సరాలుగా కనీసం మూడు పంటసీజన్లు అయిన పంట నమోదు చేసుకొని ఉన్న రైతులు అర్హులన్నారు. అర్హతకలిగిన రైతులు ఈనెల 19వతేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపిక విధానం ఆన్‌లైన్ లాటరీ, విధానం ద్వారా నిర్వహించడం జరుగుతుందనీ పాదదర్శకత, జవాబు దారి తనం కోసం జిల్లా జాయింట్ కలెక్టర్ సమక్షంలో లాటరీ పద్దతిలో ఎంపిక నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హతగల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ మండల వ్యవసాయ శాఖ అధికారి మురళీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సమయం వృధాచేయవద్దు - సమయం తిరిగిరాదు

పగిడ్యాల, మే 14, ప్రభాతవార్త : సమయం వృధాచేయవద్దు సమయం తిరిగిరాదనీ గ్రంథాలయ అధికారిణి కే.మద్దమ్మ విద్యార్థులకు సూచించారు. స్థానిక గ్రంథాలంలో గ్రంథాలయ అధికారిణి అధ్వరయంలో గురువారం వేసవి విజ్ఞాన శిబిరము నిర్వహించారు. గ్రంథాలయ అధికారిణి మాట్లాడుతూ సమయం ఎంతో విలువైనదనీ గడిచిపోయిన కాలాన్ని తిరిగిపొందలేమన్నారు. సమయం వృధాచేయకుండా పుస్తకపఠనం చేస్తే విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. తెనాలిరామకృష్ణుడు హస్యకథల్లోని " పాలు తాగని పిల్లి " కథను గ్రంథాలయ అధికారిణి వివరించారు. విద్యార్థులు క్యారమ్స్,క్రికెట్, చెస్ మొదలైన ఆటలు ఆగుకున్నారు. గ్రంథాలయ అధికారిణి విద్యార్థులకు బిస్కెట్లు చాక్లెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టరును మర్యాదపూర్వకముగా..

నంద్యాల, మే 14, ప్రభాతవార్త ప్రతినిధి : నంద్యాల కలెక్టరు కార్యాలయంలో నంద్యాల అటవీ శాఖడిప్యుటి అదికారి శ్రీచైతన్యకుమారరెడ్డి మర్యాదపూర్వకముగా కలిసి పుష్పగుచ్చం అందించారు. నూతనంగ నంద్యాల డివిజన్‌కు డిప్యుటి డైరెక్టరుగా నియమించిన శ్రీచైతన్య కుమారరెడ్డి గురువారము కలెక్టరు రాజకుమారిని కలిశారు.

ట్రాపిక్ సిఐ చాంద్‌బాష అడగాలపై చర్యలు తీసుకోండి

నంద్యాల మున్సుపాల్టి, మే 14, ప్రభాతవార్త : నంద్యాల ట్రాపిక్ సిఐ చాంద్‌బాష అడగాలపై దాదులపై మంత్ర ఇఫరూక్, కలెక్టరు యస్‌పిలు స్పందించి చర్యలు తీసుకోవాలని అటో వర్కర్సు యూనియన్‌దర్నా చేపట్టారు. గురువారము నంద్యాలలోని ఎఐటియుసి నేతృత్వములో దర్నా కార్యక్రమము చేపట్టారు. జిల్లా యంత్రాంగము చాంద్ భాషపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈయన అటో కార్మికుల కడుపు కొట్టుతున్నాడని దాదులకు పాల్పడుతూ అదిక మొత్తంలో చలానాలు వేస్తూ వీది విక్రయదారులపై బూతుల పురానన చేస్తూ ప్రత్యక్షదదులకు పాల్పడుతున్న నంద్యాల సిఐ చాంద్ బాషను వెంటనే సస్పెడ్ చేసేంతవరకు ఉద్యమాలు కొనసాగిస్తాంని చెప్పారు. అటో డ్రైవర్లపై దాదులకు పాల్పడుతూ వీదివిక్రయదారులుపై బూతు పురానం చేస్తూ వారి వ్యాపారాలకు అటంకముగ మారి తూకాల విమిషనులను రోడ్డుపై విసిరి పడేస్తు బైక్సుపై వెళ్లుతున్న ప్రజలపై ప్రత్యక్ష దాదులకు పాల్పడుతూ అగి ఉన్న అటోలకు పోటోలు కొట్టి 1500,2000 ఫైన్ వేస్తూ అటోకార్మికుల పొట్టకొడుతున్న నంద్యాల ట్రాపిక్ సిఐ చాంద్‌బాషనుసస్పెండు చేయలని డిమాండు చేశారు.

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలి..

చిన్నభూంపల్లి(కోసిగి), మే 14, ప్రభాతవార్త : సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్దంగా ఉందని, క్రైస్తవులుగా ఉన్న దళితులను ఎస్సీలుగానే కొనసాగించాలని, ముఖ్యంగా దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాను కొనసాగించాలని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరికోట ఆదెన్న డిమాండ్ చేసారు..గురువారం కోసిగి మండల పరిధిలోని చిన్నభూంపల్లి గ్రామంలో మండల పాస్టర్ల సమావేశంను సీనియర్ పాస్టర్ రాజారత్నం ఆధ ్వర్యంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కదిరికోట ఆదెన్న మాట్లాడుతూ మతం మారె మత స్వేచ్చ దళితులకు లేనప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 25లు ఎందుకు ఉన్నాయని ప్రశి ్నంచారు.. దళితులకు మత స్వేచ్చను హరిస్తున్న 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని 1955లో నియమించిన బీసీ కమిషన్, 1979లో మండల కమిషన్, 1980లో మైనార్టీ కమిషన్, 2007లో జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్‌లు కేంద్ర ప్రభుత్వానికి నివేధికలు సమర్పించినప్పటికీ వాటిని బుట్ట దాఖలు చేయడం ఎంత వరకు సమాంజసమన్నారు.. అగ్రకులాలు, ఎస్టీలు మతం మార్చుకుంటే వారి కులాలు మారడం లేదని, కేవలం ఎస్సీలోని 59 ఉపకులాలు మతం మార్చుకుంటే క్రైస్తవులుగా పరిగణించడం ఇది దళితుల పట్ల చూపుతున్న వివక్షతగా భావిస్తున్నామన్నారు.. 1956లో సిక్కు మతంలో ఉన్న దళితులను, 1990లో బౌద్ధమతంలో ఉన్న దళితులను, ఎస్సీలుగానే కొనసాగించినప్పుడు క్రైస్తవ, ఇస్లాం మతాలలో ఉన్న దళితులు ఏం పాపం చేసారని ఆవేదన వ్యక్తం చేసారు. మతం మారిన అగ్రకుల పేదలకు ఈడబ్ల్యూఎస్, ఈబిసి ద్వారా 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నప్పుడు ఎస్సీ రిజర్వే షన ్లను ఎస్సీలు అనుభవించకుంటే తప్పేముందన్నారు.. దళితులు మతంలో సంబంధం లేకుండా రిజర్వేషన్లు అమలు చేయా లని కేంద్ర ప్రభుత్వాని కోరారు..కావున సుప్రీం కోర్టు తీర్పును పున: సమీక్షించి రాజ్యాంగ బెంచ్‌కు పంపించాలని కోరారు. పాస్టర్ చింతాడ ఆనంద్ వర్సస్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అసెంబ్లీ తీర్మాణం చేసి ఎస్సీ హోదా కొనసాగించేలా పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని విన్నవించారు.. ఈ నేపథ్యంలో మంత్రాలయం నియోజకవర్గం పాస్టర్ల కమిటీ ఆధ్వర్యంలో కోసిగిలో కూడా పెద్ద ఎత్తున దళిత క్రైస్తవుల శాంతి ర్యాలీని నిర్వహించాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో పాస్టర్లు డాక్టర్ ఏ.రాజారత్నం, జంపాపురం సుమిత్రప్ప, బి.రాజు, యెహేజ్కేల్, మోజస్, ఆదాం, సుందరరాజు, శాంతిరాజు, బి.రాజేష్, కోసిగి మారెప్ప, చైతన్య స్కూల్ హెచ్ఎం. లక్ష్మన్న, ఆయా గ్రామాల పాస్టర్లు పాల్గొన్నారు..

శ్రీమద్దిలేటిస్వామి ఆలయానికి రూ.48.75 లక్షల ఆదాయం

బేతంచెర్ల, మే 14, ప్రభాతవార్త: ప్రముఖ వైష్ణవి పుణ్యక్షేత్రమైన శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి హుండిల ద్వారా రూ.48,75,058లు ఆదాయం చేకూరినట్లు ఈవో, ఉప కమిషనర్ రామాంజనేయులు, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ రమేష్ గురువారం తెలిపారు. దేవస్థానం నందు స్వామివారితోపాటు శ్రీమహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో ఏర్పాటుచేసిన హుండిలలో మార్చి 31 నుండి మే 14వ తేది వరకు భక్తలు సమర్పించిన కానుకలను ఇన్‌స్పెక్టర్ రమేష్, ఈవో రామాంజనేయులు ఆధ్వర్యంలో లెక్కించడం జరిగింది. ఇందులో నగదుతో పాటు 21 గ్రాముల బంగారం, కేజి 210 గ్రాముల వెండి వచ్చినట్లు వారు తెలిపారు. ఈలెక్కింపు కార్యక్రమంలో బేతంచెర్ల పట్టణానికి బాలాజీ సేవాసమితి సభ్యులు, డోన్ పట్టణానికి చెందిన మద్దిలేటిస్వామి సేవాసమితి సభ్యులు, వాసవి సేవా సమితి సభ్యులు, అమ్మవారిశాల సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

స్కంద సమస్యలు తీర్చాలన్న ప్రజలు..

: సానుకూలంగా స్పందించిన మంత్రి..

కోవెలకుంట్ల, మే 14, ప్రబాతవార్త : పట్టణంలోని స్కంద కాలనీలో డ్రైనేజి ఇతర సౌకర్యాలు కొరత ఉందని వాటినితీర్చాలని కాలనీకి చెందిన మహి ళలు పురుషులు మంత్రి బిసి జనార్ధనరెడ్డిని కలిసి వినతిపత్రము అందించారు. పట్టణ శివారుల్లో చాలా కాలంక్రితముస్కంద కాలనీ నిర్మాణము జరిగిందని అక్కడ డ్రైనేజి సమస్య ఉందని అలాగే నాగలింగేశ్వర దేవాలయం వద్ద నుండి పాత పోలీసు క్వాటర్సు మీదరుగా స్కందాన్నికోవెల్ కాలనీ కకమ్యునీటి హాలు ఉమెన్స్ సార్కు కమ్యునిటి పార్కు లను అనుసందానము చేస్తు 400మీటర్ల డ్రైనేజితో కూడిన సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. దీనిక స్పందించి మంత్రి బిసి వెంటనే అక్కడేఉన్న ఈఓ ప్రకాశ్‌నాయుడుతో మాట్లాడారు. ఈకాలనీకి పంచాయలతి అనుమతులు ఉన్నాయి అపసలు కాలనీ విస్థీర్ణము ఎంత అలాగే కమ్యునిటి పర్‌పస్‌కుస్థలము ఇచ్చారా? ఇస్తే ఎంత ఇచ్చాని చెప్పారు ఈఓ సమాదానము ఇస్తు కాలనీ మొత్తం 40ఎకరాల్లో ఉందని దీనికి గాను 10శాతము కమ్యునిటి పర్‌పస్‌కు ఇచ్చారని చెప్పారు. అందులో కొంత బాగము సచివాలయం ఇతర వాటికి కేటాయించారని చెప్పారు ఎలా ఇస్తరని ప్రశ్నించారు. అసమయంలో తాను లేని చెప్పడముజరిగింది. అయితే అక్కడ ఎంత ఉందని ఎలా ఉందని ఏమి చేయాలో పరిశీలించి తనకు వారము రోజుల్లో రిపోర్టు అందించాలని ఈఓను అదేశించారు. అనంతరము వారితో మాట్లాడుతూ తనకు నివేదిక వచ్చినపిదప పరిస్థితిన బట్టి మీ సమస్యలకు పరిస్కారము చూపిస్తానని హామీ ఇచ్చారు..

మండలానికి నూతన వీఆర్వోల నియామకం

మంత్రాలయం, మే 14, ప్రభాతవార్త; మంత్రాలయం మండలానికి ప్రభుత్వం నూతన వీఆర్వోలను నియమించినట్లు తహసీల్దార్ రమాదేవి గురువారం తెలిపారు. చెట్నహళ్లి గ్రామానికి షేక్‌రేష్మ, రాంపురంకు భాగ్యరాజు, రచ్చుమర్రికి బోయ రమేష్, మంత్రాలయంకు బోయ వెంకటేశ్వర్లు, మాల పల్లికి హరికృష్ణనాయక్, వగరూరుకు శేషమ్మలను నియమించినట్లు తెలిపారు. మొత్తం ఆరుగురు వీఆర్వోలు మండలానికి నూతన వీఆర్వోలుగా వస్తారన్నారు. త్వరలోనే విధుల్లో చేరతారన్నారు.

కలెక్టర్ చేతులమీదుగా మెమోంటో అందుకున్న విద్యార్థిని

మంత్రాలయం, మే 14, ప్రభాతవార్త; మంత్రాలయం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన హెచ్.దీపికను జిల్లా కలెక్టర్ ఎ.సిరి అభినందించి మెమోంటోను అందజేసినట్లు ప్రిన్సిపాల్ శాంతి గురువారం తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ మెమోంటో అందించి విద్యారి ్థని అభినందించడం జరిగిందన్నారు. చదువు లో రాణించే విద్యార్థినీలకు మంచి భవిష్యత్ ఉంటుం దని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారన్నారు. తమ పాఠశాల నుంచి పదిలో చాలామంది విద్యార్థినీలు ఉత్తమఫలితాలు సాధించారని చెప్పారు. కేజీబీవీ సిబ్బంది ఉన్నారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగ రవీంద్రకు ఘనసన్మానం

పాములపాడు, మే 14, ప్రభాతవార్త: పాములపాడు మోడల్ స్కూల్‌లో పదవతరగతి ఫలితాల్లో వందశాతం సాధించినందుకు పేరెంట్ కమిటీ చైర్మన్ వేణుగోపాల్, రుద్రవరం ఉశేన్‌బాష, విద్యార్థుల తల్లిదండ్రులు నాగ రవీంద్రను ఘనంగా సన్మానించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ మోడల్‌స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులు మంచిమార్కులు సాధించి వందశాతం ఉత్తీర్ణత సాధించారని అందులో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల కృషి ఎంతగానో ఉందన్నారు. ప్రిని ్సపాల్ విద్యార్థుల చదువుల పట్ల ఎంతో శ్రద్దచూపారని విద్యార్థులు క్రమశిక్షణ పాటించడం, ఉపాధ్యాయులు సూచనలు చేయడం వంటి కార్యక్రమాలు చేస్తున్నారని చదువుతో పాటు క్రీడల్లో జిల్లా్సాయి, రాష్ట్రస్థాయిలో షీల్డ్ సాధించారని ప్రిన్సిపాల్ విద్యార్థులకు మంచి సూచనలు చేస్తు పాఠశాలను క్రమశిక్షణలో నడపడంతో ఆయన కృషి ఎంతగానో ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ సాయికృష్ణ, రాము, మల్లిఖారు ్జన, బాలకృష్ణ, శ్రీరాములు, నాగేశన్న బాబువలి, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా మొదలైన వివిధ పంటల సాగు

రుద్రవరం, మే 14, ప్రబాతవార్త: మండల పరిధిలోని అయా గ్రామాల్లో ముందస్తుగా జోరుగా మొదలైన వివిధ పంటల సాగు. గత సంవత ్సరం పండించిన పంటలు పూర్తి అయిన తరువాత ఈ సంవత ్సరం ముందుగా రైతన్నలు తమ పొలాల్లో ఉన్న గడ్డిని కాలిచి ట్రాక్టర్‌తో సేద్యం చేసి బోజలు తొలి మిరప, అరటి, మరియు పంటలకు పచ్చిరొట్టెపైరుగా అందించే జనుము, జీలుగ వంటి పైర్లను వేశారు. ఈసంవత ్సరం రైతన్నలు ముందస్తుగా తమ పంటలను పండించుకునేందుకు వ్యవసాయంలో నిమగ్నమయ్యారు. రబీసీజన్‌లో పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో ముందస్తుగా పంటలు వేస్తే అధిక దిగుబడి సాధించి గిట్టుబాటు ధర పండించిన ధాన్యానికి లభిస్తుందని ఎంతో ఆశతో రైతన్నలు ఇలా పంటలు ముందస్తుగా సాగుచేస్తున్నారు.

17న కురువ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

గడివేముల, మే 14, ప్రభాతవార్త; ఈనెల 17వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు కర్నూలు నగర సమీపంలోని పెద్దపాడు రోడ్డులోని ఏపీ మోడల్ స్కూల్ పక్కన ఉన్న శ్రీ వీరలింగేశ్వరస్వామి ప్రాంగణంలో కురువ విద్యార్థుల ప్రతిభ పురస్కార ప్రదానోత్సవం కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఎం.కె.రంగస్వామి సమక్షంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదరి ్శపాపారాయుడు తెలిపారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలు, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు నిబంధనల ప్రకారం పంపిన విద్యార్థినీ, విద్యార్థులకు కర్నూలు జిల్లా కురువ సంఘం తరపున మెమోంటో ప్రతిభా పురస్కారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు, కురువ సంఘం నాయకులు, కురువ కులస్తులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రైల్వేస్టేషన్ పక్కన గుర్తు తెలియని శవం లభ్యం

కోవెలకుంట్ల, మే 14, ప్రభాతవార్త : పట్టణంలోని రైల్వే స్టేషన్ పక్కన గుర్తు తెలియని శవం లభ్యము అయినట్లు యస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. గురువారము ఉదయం 10గంటల సమయంలో అ వ్యక్తి ఉన్నాడని మద్యం అతిగా సేవించడము వల్ల ఎండ తీవ్రతకు మృతి చెందిఉంటాడనిఅంటున్నారు ఇతనిఅచూకి తెలిసిన వారు కోవెలకుంట్ల పోలీసు వారికి కింద నెంబర్లు 9121101174,అలాగే సిఐ నెంబరు 9121101173 కాల్ చేయాలని యస్ఐ చెప్పారు.

వైసీపీ మండల సోషల్ మీడియా కన్వీనర్‌కు పరామర్శ

రుద్రవరం, మే 14, ప్రభాతవార్త: మండల కేంద్రం రుద్రవరంలోని బెస్త కాలనీలో నివాసం ఉంటున్న వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా మండల కన్వీనర్ నల్లవాగుపల్లి ఖాదర్ బాషను గురువారం ఆళ్లగడ్డ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి పరామర్శించారు. వైస్సార్‌సోషల్ మీడియా కన్వీనర్ గత కొద్దిరోజుల క్రితం వెన్నముక నొప్పితో బాధపడుతూ కర్నూలు ఆసుపత్రిలో ఓపెన్ సర్జరీ జరిగి తననివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకొని గంధం వీరా రాఘవరెడ్డి ఖాదర్‌బాషను పరామర్శించి ఆయన ఆరోగ్యం విషయం గురించి అడిగి తెలుసుకొని మీ కుటుంబానికి తమ అండతో పాటు వైసీపీ, గంగుల కుటుంబం ఎల్లవేళల మీకు కుటుంబానికి భరోసా ఉంటామన్నారు. అనంతరం బెస్తకాలనీకి చెందిన వైసీపీ కార్యకర్త కోవెలకుంట్ల బొజ్జన్న కుమారుని వివాహానికి హాజరై నూతన వధువరులను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈయనతో పాటు తెలుగు లద్దు నాగన్న, తదితర వైసీపీ కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

దళిత సంక్షేమంపై.. ప్రత్యేక దృష్టి..!

: ప్రజా ఫిర్యాదుల స్వీకరణలో ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్

: భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు

కర్నూలు, మే 14, ప్రభాతవార్త : దళితుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. దళితుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు సమర్థవంతంగా ప్రజలకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారని, ముఖ్యంగా భూ సంబంధిత సమస్యలు అధికంగా ఉన్నాయని చెప్పారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అట్రాసిటీ కేసులు అధికంగా నమోదవు తున్నాయని, వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వెల్లడించారు. జిల్లాల్లో ప్రస్తుతం 113కు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి త్వరితగతిన చర్యలు చేపడతామని తెలిపారు. దళితులు ఆత్మగౌరవంతో జీవించే పరిస్థితులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సివిల్ రైట్స్ సమావేశాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని, చైతన్యవంతమైన సమాజం ద్వారానే అట్రాసిటీలను సమర్థంగా నిరోధించగలమని ఆయన పేర్కొన్నారు.

అత్యాచార రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి :

కర్నూలు జిల్లాను అత్యాచార రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా సమ సమాజ నిర్మాణం జరగాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన మొత్తం 113 ఫిర్యాదులు నమోదవగా, ఇప్పటివరకు కేవలం 11 కేసులకే యాక్షన్ టేకెన్ రిపోర్ట్ అందిందని, 102 కేసులు పెండింగ్‌లో ఉండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రైవేట్ కేసుల వైపు మళ్లించకుండా, చట్టబద్ధమైన చర్యల ద్వారా వ్యవస్థపై విశ్వాసం పెంచాలని అన్నారు. ఎస్సీ వర్గాలకు పెండింగ్‌లో ఉన్న 240 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను ప్రాధాన్యతతో వెంటనే పూర్తి చేయాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ కింద ఎస్సీ కుటుంబాలను గ్రూపులుగా ఏర్పాటుచేసి ఆర్థికంగా బలోపేతం చేయాలని పశుసంవర్ధక శాఖకు సూచించారు. వ్యవసాయ డ్రోన్ గ్రూపుల్లో ఎస్సీలకు ప్రత్యేక వాటా ఉండాలని, సాధారణ భాగస్వామ్యంతో సరిపెట్టవద్దని స్పష్టం చేశారు. భూ సమస్యలు, అసైన్డ్ భూములు, హౌస్ సైట్ పట్టాలు, పెన్షన్ల అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. అట్రాసిటీ బాధితులకు పెన్షన్ల కోసం అవసరమైన నిధుల సమస్యను కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో చట్టబద్ధంగా 60 రోజుల్లో విచారణ పూర్తి చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఫిర్యాదును సాక్ష్యాధారాల ఆధారంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలలో ఎస్సీ కమిషన్ సెక్రెటరీ చిన్న రాముడు, కర్నూలు ఇంచార్జి ఆర్డీఓ అనురాధ, ఎస్సీ కమిషన్ సభ్యులు సీతారాం రావడ, బిక్షం మేకల, పాకనాటి గౌతమ్ రాజ్, రామాంజినమ్మ, డీవీఎంసీ సభ్యులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఎస్సీ కమిషన్ సభ్యులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అవినీతిమయంలో మునిగి తేలుతున్న ఓ శాఖ అధికారి..!?

: ఏ పని చేయాలన్నా ముడుపులు అందనిదే ముందుకు కదలడు

: ఆ శాఖ అధికారి ఎవరి మాట వినడు.. ముడుపులు అందిన సమస్య తీరదు

పట్టణంలో ఓ శాఖ అధికారి అవినీతిమయంలో మునిగి తేలుతున్నాడు ఆ అధికారి ఏ పని చేయాలన్నా ముందస్తుగానే చెల్లించక తప్పదు ఒకవేళ అధికారి చెప్పిన సమయానికి ముడుపులు చెల్లించ లేకపోతే వెంటనే ఆ వ్యక్తులపై ఆగ్రహం వ్యక్తం చేయడమే ఆ శాఖ అధికారి నైజం.ఆ అధికారి చెప్పేది ఒకటి చేసేది మరొకటి నమ్ముకున్న వారికే నట్టేట ముంచే తత్వం ఆధికారిది ముందస్తు ముడుపులు తీసుకొని సమస్యలు తీరక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంటుంది అనే విధంగా ఆ అధికారి తీరు ఉంటుందని చెప్పుకోవచ్చు

ఆత్మకూరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త : ఆ శాఖ అధికారి అడిగిన మొత్తంలో ముడుపుల్లో కొంత పెడితే ఆ సమస్య అలాగే నెలల తరబడి ఆ సమస్య కోసం అధికారి చుట్టూ తిరగాల్సిందే ఆ అధికారి తమ శాఖలో అందరిని అడ్డం పెట్టుకొని కావలసినంత దోచుకో దాచుకో అనే విధంగా అధికారి తీరు కొనసాగుతుందని చెప్పవచ్చు ఒకవేళ ఆ అధికారి వద్ద సమస్య పరిష్కారం జరగకపోతే అందుకు పెద్ద సాక్ష్యం అని చెప్పవచ్చు. వివిధ సమస్యలతో పరిష్కారం కోసం వెళ్తే ఆ శాఖ అధికారి జోబులు నింపనిదే సమస్య పరిష్కారం జరగడం లేదు ఆ శాఖలో జరుగు తున్న అవినీతిమయంపై నిఘవర్గాలు ఎందుకు మౌనం పాటిస్తున్నాయో నేటికీ ఎవరికి అంతు చిక్కడం లేదు. ఖద్దర్ వేసిన నాయకులకు రాజ మర్యాదలు చేస్తూ రాష్ట్రంలో ఓ కీలక శాఖ మంత్రి వర్గం నుండి అధికారికి ఫోన్ కాల్ రావడంతో తన శాఖలో జరిగిన తోటి ఉద్యోగిపై దాడి జరిగిన కేవలం ఆ శాఖ నుండి ఫోన్ కాల్ వచ్చిందని కారణంతో ఆ విషయాన్ని బెదిరింపులు చేసి అక్కడితో సర్దుమనిగించారు. అదే శాఖలోనే ఆ ఉద్యోగిపై దాడి చేసిన వ్యక్తిని ఆ రాష్ట్ర శాఖ మంత్రివర్గంలో బంధువులు ఉన్నారంటూ.. ప్రతిరోజు అదే శాఖాధికారి ముందు గంటల తరబడి కూర్చోబెట్టుకొని రాజ మర్యాదలు చేస్తూ ఆ శాఖ అధికారి వద్దకు అనేక సమస్యలు చెప్పుకునేందుకు వెళ్తే ఆ ఖద్దర్ వ్యక్తుల ముందే సమస్యలు వింటూ అవలీలగా వారితో చెప్తూ నవ్వుకుంటూ హేళన చేస్తూ ప్రజల సమస్యలను ఆ ఖద్దర్ వ్యక్తుల ముందు వారి పర్సనల్ సమస్యలను సైతం బహిర్గతం చేస్తూ నవ్వులాటగా అధికారి నిర్వహిస్తున్న తీరును ప్రజలు ముక్కున వేలేసుకుంటూ అసహనానికి గురవుతున్నారు. బాధ్యతగల ఆ శాఖ అధికారి ప్రజల సమస్యలు తెలుసుకొని రహస్యంగా వారి సమస్యలను పరిష్కరించాల్సి ఉన్నప్పటికీ ఎల్లప్పుడూ ఆ ఖద్దర్ వ్యక్తులతో ఆ శాఖ కార్యాలయంలోనే దర్శనంఇస్తూ ఉంటారు పలువురు వారి సమస్యలను చెప్పుకునేందుకు ఆ అధికారి ఒంటరిగా ఉంటే వెళ్లాలని గంటల తరబడి వేచి చూసిన ఆ అధికారి చిక్కడు దొరకడు దాచుకో దోచుకో అనే విధంగా ఆయన ముడుపుల సంపాదన మూడు పువ్వులు ఆరు కాయలు అనే విధంగా కొనసాగు తుంది. అతి త్వరలోనే ఆ శాఖ అధికారి తీసుకున్న లక్షల ముడుపుల వివరాలు ఆ శాఖ అధికారికి కొమ్ముకాస్తున్న ఖద్దర్ నాయకుల పూర్తి వివరాలు, సమస్య తీరక ముడుపులు జేబులో వేసుకుని తిరుగుతున్న బాధితుల వివరాలను అతి త్వరలోనే పాఠకులకు ప్రభాతవార్త ప్రత్యేక కథనాన్ని అందించనుంది.

వెల్దుర్తి కేజీబీవీ విద్యార్థినిని సన్మానించిన కర్నూలు జిల్లా కలెక్టర్

వెల్దుర్తి,మే 14,ప్రభాతవార్త

కర్నూలు జిల్లాలోని కేజీబీవీలన్నింటిలో యస్.యస్. సి మార్కు లలో రెండవ స్థానం సాధించినందుకు వెల్దుర్తి కేజీబీవీ విద్యార్థిని బి. మేఘనను గురువారం కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి సత్కరించారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ షాకిర బేగం కలెక్టర్ కు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు

కర్నూలు జి జి హెచ్ లో సూపరింటెండెంట్ తనిఖీలు

కర్నూల్ హాస్పిటల్ మే 14 ప్రభాతవార్త : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జి జి హెచ్) సూపరిం టెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు గారు ఈరోజు ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించారు.ఆసుపత్రిలోని పలు విభాగాల్లో ప్రస్తుతం జరుగుతున్న టాయిలెట్ మరమ్మత్తుల పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గతంలో ఓ బి జి మరియు గైనకాలజీ విభాగానికి చెందిన శాంపిల్స్, రిపోర్టుల కోసం రోగులు దయాగ్నస్టిక్ బ్లాక్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఈ ఇబ్బందులను తొలగిస్తూ, ఇప్పుడు ఎం సి హెచ్ (మాతృ శిశు ఆరోగ్య కేంద్రం) బ్లాక్‌లోనే ప్రత్యేకంగా రిపోర్టులు మరియు శాంపిల్స్ సేకరణ కోసం ఒక గదిని ఏర్పాటు చేశారు.కొత్తగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని సూపరింటెండెంట్ పరిశీలించి, రోగులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.

రైతుల మేలు కోసమే జొన్నల కొనుగోలు కేంద్రం

- ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

ఆళ్లగడ్డ, మే 14, ప్రభాతవార్తః రైతులకు ఎలాంటి ఇబ్బదులు కలుగకుండా వారికి మేలు జరిగేందుకు జొన్నలకు మద్దతు ధర కల్పించి కొనుగోలు కేంద్రం ద్వారా ప్రభుత్వం జొన్నలు కొనుగోలు చేయడం జరుగుతుందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. గురువారం మార్కెట్‌యార్డులో డీసీఎంఎస్ కార్యాలయం వద్ద ఆళ్లగడ్డశాఖ మేనేజర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతుల ముఖంలో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. రైతులు జొన్నల కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వం నిర్ణయించి కనీస మద్దతు ధర క్వింటాకు రూ.3699ల ప్రకారం విక్రయించుకోవచ్చన్నారు. రైతుల కష్టానికి తగిన గౌరవం దక్కేలా ప్రతి విషయంలో రైతులకు తోడుగా ఉంటామని హామి ఇచ్చారు. అవసరమైతే రైతుల మేరకు జీపీఎస్ విధానం తీసివేసేందుకు కృషిచేస్తామన్నారు. ఈవిషయంలో జిల్లా కలెక్టర్, వ్యవసాయశాఖ మంత్రితో చర్చించి తమ వంతుగా కృషిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడి విజయశేఖర్, సివిల్ సప్లయి అసిస్టెంట్ మేనేజర్ ముంతాజ్, మార్కెట్‌యార్డు కార్యదర్శి నారాయణస్వామి, 6 మండలాల వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు ఎన్యూమరేటర్లకు షోకాజ్ నోటీసులు

కర్నూలు మున్సిపల్, మే 14, ప్రభాతవార్తః గృహ గణనలో నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న ముగ్గురు ఎనూ మ్యరేటర్లకు షోకాజ్ నోటీసులు జారీచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. ఈనెల 20 నాటికి గృహ గణనను పూర్తిచేయాలని ఎన్యూమరేట్లు, సూపర్‌వైజర్లు సమన్వయంతో పనిచేయాలన్నారు. శుక్రవారంలోపు 50 శాతం గణన పూర్తిచేయాలని, స్వల్పంగా ఉన్న బ్లాక్‌లను స్వయంగా తనిఖీచేస్తానని స్పష్టం చేశారు.

పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం సహించను

- **నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**
- **నిర్లక్ష్యంగా వ్యవహరించిన శానిటేషన్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు**
- **విధులకు అలసత్వం వచ్చిన 9 మంది సిబ్బందికి వేతనాలు కోత**

కర్నూలు మున్సిపల్, మే 14, ప్రభాతవార్తః నగరంలో చేపట్టే పారిశుద్ధ్య పనుల్లో అలసత్వాన్ని ఏమాత్రం సహించబోమని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. గురువారం నగరంలోని రెండవ శానిటేషన్ డివిజన్ నందు కమిషనర్ మస్టర్ తనిఖీచేశారు. 4, 5 వార్డుల్లో విస్తృతంగా పారిశుద్ధ్య పనులు తనిఖీచేశారు. పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్న సిబ్బందిపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన శానిటేషన్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీచేయాలని అదేశించారు. విధులకు అలస్యంగా హాజరయిన 9 మంది సిబ్బంది వేతనాలు కోత విధించాలని శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌ను అదేశించారు. పారిశుద్ధ్య పనుల్లో ఎలాంటి ఒత్తిడి వచ్చినా పట్టించుకోవద్దని ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రతి పనిని పిన్ టు పిన్ పాయింట్‌గా ప్రణాళికబద్ధంగా అమలుచేయాలని స్పష్టం చేశారు. మస్టర్ వేసి ఇంటికి వెళ్లిపోతే ఇంటికే పరిమితం కావాల్సి వస్తుందని కఠినంగా హెచ్చరించారు. సిబ్బందికి అధికారుల అదేశాలు స్పష్టంగా తెలియజేయడం బాధ్యత కాదా? నాకే కాకమ్మ కథలు చెబుతారా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. అనంతరం కింగ్‌మార్కెట్ ప్రాంతాన్ని పరిశీలించిన

కమిసనర్ వ్యాపారస్థులకు స్వచ్ఛత, రహదారి అక్రమణలపై తొలగించి పలు సూచనలు చేశారు. ప్రతివ్యాపారి తమ దుకాణం వద్ద డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా కొండారెడ్డి బురుజు వద్ద ఉన్న అన్నక్యాంటీన్‌ను, వెంకటరమణ కాలనీ లోని పాత పంప్‌హౌస్‌లో ఈ ఆటోల పార్కింగ్ ప్రదే శాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో ప్రజారోగ్యధి కారి డాక్టర్ ఎం రఘు, ఎస్ఈ రమణమూర్తి, డిఈ పవన్‌కుమార్‌రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు రాజు, లోకేష్, జిలాని తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు జ్ఞానానికి నిలయాలు.. : ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

చాగలమర్రి, మే 14, ప్రభాతవార్త: గ్రంథాలయాలు జ్ఞానమునకు నిలయాలని ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం ఆమె గ్రంథాలయ ప్రారంభోత్సవంలో భాగంగా విలేకరులతో మాట్లాడుతూ గత పూర్వ దినాలలో గ్రంథాలయాలలో పుస్తకాలను చదివి జ్ఞానం సంపాదించే వారన్నారు. పూర్వవైభవం వచ్చే విధంగా గ్రంథాలయాలు, గ్రామీణ, పట్టణ యువతకు సహకారం అందిస్తాయన్నారు. చాగలమర్రి గ్రంథాలయంలో పాఠకులకు సౌకర్యార్థంగా ఫర్నిచర్ ను భూమా ట్రస్ట్ ద్వారా ఇస్తామని ఎమ్మెల్యే అఖిలప్రియ తెలియజేశారు. మొబైల్, ల్యాప్ టాప్, ట్యాబ్ ద్వారా పిల్లలు, యువత

సమయం అంతా వృధా చేస్తున్నారని, కొంత సమయమైనా గ్రంథాలయాల్లోని పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని సంపాదించాలని కోరారు. శాఖ గ్రంథాలయంలో ఎటువంటి అసౌకర్యం ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు ఎమ్మెస్ అన్సర్ భాష , మండల కన్వీనర్ నరసింహారెడ్డి, మైనార్టీ నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, కొలిమి షరీఫ్, నంద్యాల జిల్లా బీసీ సెల్ స్పోక్ పర్సన్ చల్ల, రామ నరసింహారెడ్డి, రాష్ట్ర మాంస అభివృద్ధి డైరెక్టర్ అజీమ్,గ్రంథాలయ చైర్మన్, జిల్లా గ్రంథాలయ అధికారి, శాఖ గ్రంథాలయ అధికారి రామచంద్రుడు పలువురు ఉన్నారు.

ఆదోని పెద్దకడబూరు రోడ్డు పనుల పై కాంట్రాక్టర్ నిర్లక్ష్యం తగదు..!

: ఒకే జెసిబి తో నత్తనడకన

: రోడ్డు పనులు పై టిడిపి నేత ఆగ్రహం...

: తవ్వేసిన కంకరపై ప్రయాణం చేయలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు

పెద్దకడబూరు మే 14 ప్రభాతవార్త : ఆదోని బైచిగేరి క్రాస్ నుండి మండల కేంద్రమైన పెద్దకడబూరు వరకు చేపట్టే రోడ్డు పనులు ప్రారంభమై 20 రోజులైనా సంబంధిత కాంట్రాక్టర్ ఒకే ఒక్క జెసిబి తో రోడ్డును తవ్వుతూ పనులు నత్త నడకన చేపట్టడంపై టిడిపి సీనియర్ నేత చిన్నకడబూరు దశరథ రాముడు ఆగ్రహం వ్యక్తం చేశారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తవ్వేసిన కంకరపై ప్రయాణికులు వాహనదారులు ప్రయాణం చేయలేక తీవ్ర

ఇబ్బందులు పడుతున్నారని ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు ఎందుకు పట్టించు కోవడంలేదని ఆయన ప్రశ్నించారు ఒకవైపు నుండి జెసిబి తో పనులు చేపడితే మరోవైపు నుండి తారు రోడ్డు పనులు చేపట్టాలని అప్పుడైతే రోడ్డు పనులు వేగంగా పూర్తి అవుతాయి అన్నారు సంబంధిత కాంట్రాక్టర్ ఆదోని పెద్దకడబూరు రోడ్డు పనులను పట్టించుకోవడంలేదని రోడ్డు పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తే వారం రోజుల్లో పనులు పూర్తి చేయొచ్చు అన్నారు ఎక్కడో వేరే చోట పనులు చేపిస్తూ ఇక్కడ పనులను నిర్లక్షయం చేయడం దారుణమన్నారు ప్రజల ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని రోడ్డు పనులను వేగవంతం చేసి పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు నత్త నడకన జరుగుతున్న పనుల విషయమై సంబంధిత ఉన్నత అధికారుల దృష్టి తీసుకెళ్తామన్నారు

వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా పని చేయండి

నంద్యాల, మే 14,ప్రభాతవార్తప్రతినిధి

వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమతనంగా పని చేయాలని జిల్లా కలెక్టరు రాజకుమారి మండలగ్రామ స్థాయి స్పెషల్ అదికారులు మరియు సంబందిత శాఖల అదికారులను అదేశించారు.గురువారము కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫ్‌రెన్సుహాలు నుండి తాగునీరు సరఫరా పారిశ ుద్యము ప్రజాభిప్రాయ సర్వేలు మరుగుదొడ్ల నిర్మాణము మరియు ప్రభుత్వం పథకాల అమలుపై వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమావేషము నిర్వహించారు. ఈసందర్భముగ కలెక్టరు మాట్లాడుతూ వేసవిలో 44,45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదువుతున్న నేపద్యములో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టము చేశారు. ప్రతి గ్రామంలో నీటి వనరులు ఓవర్ హెడ్ ట్యాంకులు బోర్‌వెల్స్ పైపులైనుల పరిస్థితిని స్పెషల్ అఫీసర్లు క్షేత్ర స్థాయిలో తనికీ చేయాలని సూచించారు. క్లోరినేషన్ ప్రక్రియను అదికారులు పూర్తిగాఅవగాహణ చేసుకోవాలని జిల్లాలో 100శాతము ఇన్‌లైన్ క్లోరినేషన్ అమలు కావాలని కలెక్టరు అదేశించారు. పైపులైన్ లీకేజీలు మరుగునీరు కలిసే పరిస్థితులు ఏర్పడి డయోరియా వంటి వ్యాదులు ప్రబలకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టరు తెలిపారు. గ్రామాల్లో నీటి ట్యాంకుల శుబ్రత క్లోరినేషన్‌నిర్వహించిన తేదీలను స్పష్టంగా బోర్డులపై ప్రదర్శించాలని సంబందిత రిజిష్టర్లలో నమోదు చేయాలని తెలిపారు. నీటి వనరుల పరిసరాల్లో చెత్త పిచ్చి మొక్కలు లేకుండా పరిశుబ్రంగా ఉంచాలని అదేశించారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాలకు ప్రత్యామ్నాయ నీటి వనరులను ముందస్తు గనే సిద్ధం

చేసుకోవాలని కలెక్టరు అదేశించారు. పారిశుద్య నిర్వహణలో కేవలము యాప్‌లలో పోటోలు అప్‌లోడు చేయడము కాకుండా క్షేత్రస్థాయిలో స్పష్టమైన మార్పు కనిపించేలా పని చేయాలని అదికారులను అదేశించారు. ప్రతి మూడవ శనివారము నిర్వహించే సాసా స్వర్ణాంధ్రా స్వచ్ఛ అంధ్ర కార్యక్రమంలో మండల గ్రామ స్థాయి ప్రత్యేక అదికారులు తప్పనిసరిగా పాల్గొనాలని అదేశించారు. రాష్ట్ర ర్యాంకింగ్స్ లిక్విడ్ మరియు ఫికల్ వేస్ట్ మేనేజ్‌మెంటు అంశాల్లో జిల్లా వెనుకబడిందని పేర్కొంటూ పరిస్థితిని మెరుగుపరచాలని సూచించారు.రోడ్లకు ఇరువైపుల ఉన్న చెత్తను తొలగించేందుకు స్వచ్ఛపదము కార్యక్రమాన్ని ప్రతి బుదవారము తప్పనిసరిగా నిర్వహించాలని కలెక్టరు అదేశించారు. ముఖ్యంగా యాగంటి మహానంది, ఓంకారము శ్రీశైలము నందవరము అహోబిలం అత్మకూరు వంటి పర్యాటక మరియు అద్యాత్మిక ప్రాంతాకు వెళ్ల మార్గాల్లో పరిశుబ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అదేశించారు.పిడియస్ మొబల్ డిస్పెన్సింగ్‌యూనిట్లను ఇప్పుడు స్వచ్ఛ రథాలుగా వినియోగిస్తూ గ్రామాల్లో చెత్త సేకరణ చేపడుతున్నట్లు కలెక్టరు వివరించారు. ప్రజలు ఇంటి వద్ద ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను అందిస్తే వాటికి బదులుగా అవరమైన వస్తువులు అందించే విదానము అమలు చేస్తున్నట్లు తెలిపారు. మే18నుండి 25 వరకు స్వచ్ఛ రథం గ్రామానికి వచ్చిందా? ఇంటింటికి చెత్త సేరణ జరుతుందా. వారానికి కనీసము రెండు సార్లు చెత్తను తీసుకెళ్లుతున్నారా వంటి అంశాలపై జ్రల్లో విస్తృత అవగాహణ కల్పించాలని కలెక్టరు అదేశించారు.పియం అవాస్ యోజన కింద జిల్లాలో దాదాపు 36వేల ఇళ్లు పూర్యిఇనా అందులో సుమారు 4500 ఇళ్లకు మరుగుదొడ్లు లేక పోవడముపై కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి మండలం గ్రామంలో అసరమైన టాయిలెట్ల వివరాలను గుర్తించి వెంటనే ప్రతిపాదనలు పంపాలని స్పెఫల్ అదికారులును అదేశించారు. జిల్లాలోమంజూరైన 561 టియలెట్లలో మిగిలిన 149 నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. నిదుల వినయోగము పారదర్శకంగా ఉండాలని శానిటేషన్ వీది దీపాలు రోడ్డు డ్రైనేజీ అరోగ్యం విద్య, వంటి అంవాలకు ప్రాదాన్యతనిస్తూ నిదులను వినియోగించాలని కలెక్టరు తెలిపారు. ప్రజలకు తాగునీరు పారిశుద్యము వీది దీపాలు వంటి ప్రాథమిక సేవల విషయంలో ఎలాంటి సమస్యలు లేకుండా అదికారులు సమన్వయముతో పని చేయాలని ప్రజలఫీడ్ బ్యాక్ అదారములనే జిల్లార్యాంకులు మరియు అదికారుల పనితీరు నిర్ణయించబడుతుందని కలెక్టరు స్పష్టము చేశారు.

ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు ఘనస్వాగతం

కర్నూలు మున్సిపల్, మే 14, ప్రభాతవార్తః కర్నూలు నగరానికి విచ్చేసిన ఎస్సీ కమిషన్ చైర్మన్ కెయస్ జవహార్‌ను స్థానిక రాష్ట్ర ప్రభుత్వ అతిథిగృహంలో నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు.

ఆది దేవుడిని అనుగ్రహము అందరికి కలుగాలి

కోవెలకుంట్ల, మే 14,ప్రభాతవార్త : ఆది దేవుడైన ఈశ్వరుని అనుగ్రహము అందరిక కలుగాలని రాష్ట్ర రోడ్డు భవనలు పెట్టుబడులుమౌళిక వసతుల శాఖా మంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. గురువారము కోవెలకుంట్ల మండలంలోని లింగాల గ్రామంలో శ్రీపార్వతి సమేతము సోమేశ్వరస్వామి ,శ్రీసీతారామలక్ష్మణ ,ఆంజనేయస్వామి ఆలయవిగ్రహ ప్రతిష్టం కార్యక్రమంలో మంత్రి బిసి పాల్గొని నూతనంగా పునరుద్దరించి విగ్రహాలను దేవాలయాలను ప్రారంబించించారు. అనంతరము ఆయనకు పూర్ణకుంబాబిషేకముతో అలయంలోకి అహ్వానించి పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. ఈసందర్బము అదిదేవుడైన ఈశ్వరుని పలు రూపాల్లో పిలుస్తామని అయనఅనుగ్రహము అందరికి కలుగాలని అన్నారు. అలాగే ఇక్కడ సీతారామలక్ష్మణ, ఆంజనేయస్వామి దేవాలయాల్లో విగ్రహాలు ప్రతిష్టించుకోవడము ఆగ్రామానికి శుభం కలుగుతుందన్నారు.

డ్రోన్ కెమెరాతో పోల్ టు పోల్ వర్క్

: డి ఈ కమలాకర్

డోన్ మే 14 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికత అభివృద్ధి లో ఆంధ్రప్రదేశ్ ముందుగా ఉందని డిఇ కమలాకర్ తెలిపారు అందులో భాగంగా డ్రోన్ కెమెరాతో పోల్ టు పోల్ తాడుతో పనిచేయడం జరుగు తుందని ఆయన తెలిపారు గతంలో పోల్స్ నాటాలన్న పోల్ టు పోల్ మధ్య వర్కర్స్ ద్వారా తాడుతో విద్యుత్ తీగలలో లాగేవారని తెలిపారు అయితే వర్కర్స్ లేకుండా ఆధునిక పరిజ్ఞానంతో డ్రోన్ కెమెరా ద్వారా విద్యుత్ వైర్లను తాడు ద్వారా లాగి విద్యుత్ స్తంభా లకు వైర్లలో అందించడంలో డ్రోన్ కెమెరా చాలా ఉపయోగ పడుతుందని ఆయన తెలిపారు గతంలో వర్షాకాలం అయితే నేమి విద్యుత్ సమస్యలు ఉన్నప్పుడు వర్కర్స్ లేనిది ఏ పని చేసే వాళ్ళు కాదని అయితే ఇప్పుడు వర్కర్స్ లేకున్నా డ్రోన్ కెమెరా ద్వారా పనులను త్వరితగతన చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడి ఏఈలు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు

మీరాపురం.. యువ అధ్యాపకుడికి డాక్టరేట్

బనగానపల్లె, మే 14 ప్రభాతవార్త: మండల పరిధిలోని మీరాపురం గ్రామానికి చెందిన రేగటి రామకృష్ణారెడ్డి డాక్టరేట్ పట్టా పొందారు. డిజిటల్ ఇంగ్లీష్ తరగతి గదుల్లో విద్యార్థుల్లో ఏర్పడుతున్న వినికిడి సమస్యలపై నిర్వహించిన పరిశోధనకు గాను బీర్ తికేంద్రజిత్ విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేసింది. డాక్టర్ లలిత్ కిషోర్ శర్మ పర్యవేక్షణలో డిజిటల్ ఇంగ్లీష్ తరగతుల్లో విద్యార్థుల వినికిడి సమస్యలు – ఒక అధ్యయనం అనే అంశంపై రామకృష్ణారెడ్డి పరిశోధన పూర్తి చేశారు.రామకృష్ణారెడ్డి బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యాభ్యాసం చేసి, అనంతరం అదే కళాశాలలో ఇంగ్లీష్ లెక్చరర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఆయన ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.రామకృష్ణారెడ్డికి డాక్టరేట్ లభించడం పట్ల ఆయన సోదరుడు ఆర్.సి. నాగిరెడ్డి, కుటుంబ సభ్యులు, కంకర గుర్రెడ్డి కళాశాల కరస్పాండెంట్ రామచంద్రారెడ్డి, స్నేహితుడు ఎం. చంద్రశేఖర్ రెడ్డి, మీరాపురం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.